

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 118 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 26, మార్చి 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




## మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు చోటు దక్కేనా !

మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాల్సిందే

రావాల్సిన హక్కులను అడిగితే కించపరుస్తారా.!

నాడు కుటుంబ పాలనే.....నేడు కుటుంబ పాలనేనా.....!

వ్యాపారస్తులకె మంత్రి పదవులా ప్రజా సేవకులు పనికిరారా.!?


మొత్తం రెడ్లు... మాలలే...

బీసీలు, మాదిగలకు మొండి చేయ్యేనా

భూకబ్జాలకు పాల్పడుతున్న మంత్రులు తొలగనున్నారా.!

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ఏం జరగబోతుంది

డాక్టర్ బరిగెల శివ



6





# నిజాయితీ కష్టం.. మోసం సులభం






డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

అట్టడుగు వర్గాలను మోసం చేయడంలో అన్ని రాజకీయ పార్టీలు ఐక్యంగా పాలుపంచుకోవడాన్ని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా పరిగణించారు. చేసే మంచిలో నిజాయితీ ఉండాలి గాని సహాయం చేసిన ప్రజలను విడమర్చి మోసాలకు గురి చేయొద్దన్నారు. ఆత్మగౌరవాన్ని చంపుకొని బ్రతుకుతున్న రోజులలో జీవిస్తున్నామన్న సంగతిని అందరం గుర్తుంచుకోవాలన్నారు. పైస సంపాదన అనే స్వార్థం మనిషిదా మానవత్వానిదా అర్థంకాకుండా పోతుందన్నారు. స్థాయికి మించి, పరుపతికి మించి, అధికారానికి మించి విచ్చలవిడిగా పైసలు సంపాదించి ఎక్కువ మొత్తంలో పోగు చేసుకున్న సంపాదనను ఏం చేయాలో తెలియక మానవ జీవితం అయోమయంలో పడుతుందన్నారు. పేదవాళ్లకు సహాయం చేయాలంటే ప్రతి మనిషి ఆత్మగౌరవం రెట్టించిన విశ్వాసంతో ఉండాలన్నారు. మానవ నిజ జీవితంలో మోసాలు చేయడం నటించడం నమ్మిస్తూ మోసగించడం సహజంగానే జరిగిపోతున్నాయన్నారు. ప్రజలకు మేలు చేయలేని దుస్థితిలో ప్రభుత్వాలు పనిచేస్తుండడం చాలా బాధాకరమన్నారు. మానవత్వం చంపుకొని నటిస్తూ బ్రతకడం కన్నా జీవం కోల్పోవడం మేలన్నారు. అట్టడుగు వర్గాలు

- మిగతా 7లో..

అట్టడుగు వర్గాలను ఆదుకోవడంలో మోసం జరుగుతుంది.

సీఎం సేవకుడు మరి నాయకుల పరిస్థితి ఏంది.

నమ్మిన వారిని నట్టేట ముంచే రోజులకు దిగజారుతున్న మానవ నిజాయితీ

లోలోపల ఎన్ని మోసాలు చేసిన బయటికి నిజాయితీగా నటిస్తున్నారు.

పనికిమాలిన సిద్ధాంతాల కోసం ప్రాణాలు తీస్తున్నారు.

మానవ విలువలను దిగజార్చుకుంటూ బ్రతకడమనేది ఒక బ్రతికేనా!.

ధనవంతులు అతి ధనవంతులుగా మారుతూ పేదవాళ్లు కటిక దరిద్రపు జీవితాలకు దగ్గరవుతున్నారు.

ప్రజలను నమ్మించి మోసగిస్తున్నది ముమ్మాటికి రాజకీయ నాయకులే.

ఎక్కువ మోసాలు చేసేటోళ్లు లోకంలో దర్జాగా తిరుగుతున్నారు.

నిజాయితీగా బతికినోళ్లను వెంటాడి వెంటాడి వేధిస్తున్నారు.

డాక్టర్ బరిగెల శివ

## మంత్రివర్గంలో మాదిగలకు చోటు కల్పించండి

మాదిగలకు సముచిత స్థానం కోసమే మా ఆరాటం.

రాజకీయ దుష్ప్రచారాలకు తెరదించండి.

తెలంగాణలో ఎంఆర్పీఎస్ సముచిత ప్రాతినిధ్యం ఇచ్చేలా విజ్ఞప్తి

హైదరాబాద్( జై భీమ్ న్యూస్)

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గత పార్లమెంటరీ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్,పెద్దపల్లి,వరంగల్ నియోజకవర్గాలలో మాదిగ సమాజానికి ఒక్క సీటు కూడా కేటాయించలేదు.ఈ జిల్లాల్లో మాదిగ సమాజం పెద్ద సంఖ్యలో ఉంది.అదే సమయంలో,ఇటీవల ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా మాదిగ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం లేదు.మేము ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఉన్నాము.కానీ మా సమాజానికి రాష్ట్ర మంత్రివర్గంలో మా జనాభా ప్రకారం తగినంత ప్రాతినిధ్యం లేదు. మేము ఏ వర్గానికి వ్యతిరేకం



కాదు.మా జాతికి సరైన ప్రాతినిధ్యం కావాలని, మా మాదిగ సమాజం నుంచి ఒక మంత్రి పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ, మాకు రాబోయే రాష్ట్ర మంత్రివర్గంలో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు వినతి పత్రాలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమలో మాదిగ ఎమ్మెల్యేలు మందుల సామ్యూల,వేముల వేరేశం,కవ్వంపల్లి సత్యనారయణ,అడ్డూరి లక్ష్మణ్ కుమార్,లక్ష్మికాంత రావు,కాలే యాదయ్య



ఎమ్మెల్సీలకు తప్పకుండా మంత్రివర్గంలో ప్రాతినిధ్యం దక్కే విధంగా మాదిగ సమాజం అండగా నిలవాలి.కొరుకున్నారు.



## త్వరలో ప్రభుత్వ ఉన్నతాధికారుల బదిలీలు

రాష్ట్ర ప్రభుత్వం అధికారుల బదిలీల కొరకు పూర్తి కసరత్తు చేస్తుంది

నమ్మకమైన అధికారుల వేటలో రాష్ట్ర ప్రభుత్వం

విశ్వాసంతో పనిచేస్తున్న అధికారులకు దక్కనున్న కీలక శాఖలు

ప్రజాపాలనకు దీటుగా ప్రభుత్వ అధికారుల నియామకం జరుగబోతుందా!

డాక్టర్ బరిగెల శివ

2




## సెక్యులర్ దేశంలో సెక్యూరిటీ కరువు

పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణంపై" పెను" అనుమానాలు

అడ్వకేట్ ఇజ్రాయిల్ ను అతికిరాతకంగా చంపారు

నిర్దాక్షిణ్యంగా చంపి నిందలపాలు చేస్తున్నారు

అతి కిరాతకంగా చంపి ఆధారాలు లేకుండా చేస్తున్నారు

క్రైస్తవ పాస్టర్లను హతమార్చడం ప్రభుత్వాల నిజాయితీఎక్కడ



క్రైస్తవులపై అత్యంత దారుణమైన దాడులు చేస్తున్నారు

చట్టం రక్షణవైపా మతోన్మాదుల వైపా

డాక్టర్ బరిగెల శివ

2


## ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, రమ్మీ గేమ్స్ మీద స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (సిట్)ను ఏర్పాటు చేస్తాం : సీఎం రేవంత్ రెడ్డి



7

## పంచాయతీ ఎన్నికలపై కొనసాగుతున్న సస్పెన్స్

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్




రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతినెలా వడ్డీలు కట్టడానికే కోట్లాది రూపాయలు చెల్లించాల్సి వస్తుందని ఓ వైపు ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. మరోవైపు గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు వస్తే పోటీ చేద్దామని ఆశించిన వారికి నిరాశే మిగులుతుంది. గత సర్పంచులకు ఒక్కొక్కరికి దాదాపుగా 20 నుంచి 50 లక్షల వరకు బిల్లులు పెండింగ్ లోనే ఉన్నాయన్న ప్రచారం నేపథ్యంలో ప్రస్తుతం లక్షలు ఖర్చు చేసి పోటీ చేయడానికి అభ్యర్థులు వెనుకంజ వేస్తున్నారన్న టాక్ రాజకీయ వర్గాల్లో కొనసాగుతోంది. ఈ క్రమంలో పంచాయతీ

- మిగతా 3లో..


జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# సంపాదకీయం

## సెక్యులర్ దేశంలో సెక్యూరిటీ కరువు

**పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణంపై" పెను" అనుమానాలు**
**అడ్వకేట్ ఇజ్రాయిల్ ను అతికిరాతకంగా చంపారు**
**నిర్దాక్షిణ్యంగా చంపి నిందలపాలు చేస్తున్నారు**
**అతి కిరాతకంగా చంపి ఆధారాలు లేకుండా చేస్తున్నారు**
**క్రైస్తవ పాస్టర్లను హతమార్చడం ప్రభుత్వాల నిజాయితీఎక్కడ**
**క్రైస్తవులపై అత్యంత దారుణమైన దాడులు చేస్తున్నారు**
**చట్టం రక్షణవైపా మతోన్మాదుల వైపా**
**డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)



తెలుగు రాష్ట్రాలను ఉలిక్కిపడేలా చేసిన ప్రపంచ స్థాయి ప్రఖ్యాతిగాంచిన పాస్టర్ రెవరెండ్ పగడాల ప్రవీణ్ హత్య అత్యంత దారుణమని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా ఖండించారు. హత్య జరిగిన సన్నివేశాలను పరిగణలోకి తీసుకొని అనుమాదాస్పద మర్డర్ కేసుగా కేసు నమోదు చేసిన పోలీసు అధికారులు సుమోటో కేసును కూడా పరిగణలోకి తీసుకొని మర్డర్ కేసు నమోదు చేసి హత్యకు కారకులైన నిందితులను ఎన్కౌంటర్ చేయాలన్నారు. సెక్యులర్ భారతదేశంలో క్రైస్తవులకు సెక్యూరిటీ లేదన్నారు. గడిచిన 10ఏళ్లుగా క్రైస్తవ సంఘాలపై క్రైస్తవ పాస్టర్లపై క్రైస్తవ విశ్వాసులపై మత ప్రచారం అనే పేరు మీద విపరీతమైన దాడులు నిర్వహించబడుతూ అతి కిరాతకంగా ప్రాణాలు తీస్తున్నారన్నారు. ప్రభుత్వాల ముసుగులో ప్రభుత్వాల కనసందల్లో జరుగుతున్న కిరాతకమైన హత్యలను ప్రభుత్వాలు దగ్గరుండి చేయిస్తున్నట్లుగా ఉందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతాం ప్రజలకు రక్షణ కల్పిస్తాం అంటూ నీతి సూత్రపు మాటలను పలుకుతున్న ముఖ్యమంత్రులు ఉప ముఖ్యమంత్రులు క్రైస్తవులపై జరుగుతున్న నిరంతరపు దాడుల పట్ల ఎందుకు స్పందించడం లేదంటూ సూటిగా అడిగారు. ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకనే క్రైస్తవులపై దాడులకు ఉసిగొలుతున్నరన్నారు. మతోన్మాదం పేరు మీద జరుగుతున్న దుష్ప్రచారాలను ,అసత్యపు ప్రచారాలను అరికట్టకుండా నిజాయితీగా, విశ్వాసంగా క్రైస్తవ జీవితంలో కొనసాగుతున్న పాస్టర్లను విశ్వాసులను అతి కిరాతకంగా చంపుతూ క్రైస్తవ సంఘాలపై దాడుల నిర్వహిస్తూ ఎక్కడికక్కడ చర్చిలను కూలదోస్తున్నరన్నారు. హత్య జరిగిన విధానం ప్రభుత్వానికి తెలవదా అంటూ ప్రశ్నించారు. అంతటి ప్రముఖమైన వ్యక్తి హత్య గావించబడితే ప్రభుత్వం కనీసం స్పందన కరువైందన్నారు. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాస్టర్ రెవరెండ్ పగిడాల ప్రవీణ్ హత్యపై స్పందించకపోతే ఆంధ్రప్రదేశ్ ప్రజలు రానున్న కాలంలో కూటమి ప్రభుత్వాన్ని తరిమికొడతారన్నారు. అదేవిధంగా హైదరాబాద్ ప్రాంతంలో ఇజ్రాయిల్ అనే న్యాయవాదిని దుండగులు కిరాతకంగా హత్య చేయడాన్ని పూర్తిగా తప్పుపట్టారు. న్యాయవాదులకే రక్షణ లేకపోతే ప్రభుత్వాలు ఎవరికి రక్షణ కల్పిస్తాయంటూ తీవ్రంగా మండిపడ్డారు. హత్య రాజకీయాలను పెంచి పోషిస్తున్న ప్రభుత్వాలను ప్రజలు గుర్తించి దీటుగా ఎదురుదాడికి దిగాలన్నారు. మతోన్మాదం ముసుగులో రాజకీయ ముసుగులో జరుగుతున్న అక్రమ హత్యలపై క్రైస్తవ సమాజం మేల్కోవాలన్నారు. క్రైస్తవ సంఘాలపై జరుగుతున్న దాడులను ప్రపంచ దేశాలన్నీ సీరియస్ గా పరిగణిస్తూ భారతదేశంలోని క్రైస్తవ సమాజానికి అండగా నిలవాలన్నారు. క్రైస్తవుల ఆత్మ రక్షణను కాపాడడానికి కేంద్ర ప్రభుత్వం నూతన చట్టాన్ని రూపొందించాలన్నారు. రాష్ట్రాల పరిధిలోని ప్రభుత్వాలు క్రైస్తవులను కాపాడుదాం అంటూనే భయంకరమైన హత్యలు జరుగుతుంటే కనీసం చర్యలు తీసుకోలేకపోతున్నారన్నారు. క్రైస్తవులపై జరుగుతున్న దాడుల పట్ల ప్రభుత్వాలు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. క్రైస్తవుల తిరుగుబాటుకు క్రైస్తవుల సహనానికి ప్రభుత్వాలు పరీక్ష పెట్టొద్దన్నారు. క్రైస్తవులకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతుంటే సుప్రీం న్యాయస్థానం క్రైస్తవులపై జరుగుతున్న దాడులను పరిగణలోకి తీసుకుంటూ నేరుగా ప్రభుత్వాలకు కఠినమైన ఆంక్షలతో కూడిన చర్యలకోసం నూతన చట్టాలను రూపొందించాలన్నారు. అంగన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గత ఆరు మాసాలుగా జై భీమ్ పత్రికలో రాయబడుతున్న చైర్మన్ కథనాలను పరిగణలోనికి తీసుకొని బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ప్రధానమైన అంశాలను తెలంగాణ సమాజానికి తెలియజేశారు. వామనరావు దంపతుల హత్య సిఐడి విచారణకు అప్పగించాలన్నారు 2021 సంవత్సరంలో మహిళలపై జరిగిన మానభంగాలు భారతదేశ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రం నాలుగో స్థానంలో నిలిచిందని తెలిపారు.అన్ని మతాలకు సమాన ప్రాధాన్యతను ఇచ్చే విధంగా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ముందుకు వచ్చి భరోసా కనిపిస్తూ కల్పిస్తామన్నారు.



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## త్వరలో ప్రభుత్వ ఉన్నతాధికారుల బదిలీలు

హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

తెలంగాణ రాష్ట్రంలో ఐఏఎస్ ,ఐపీఎస్ అధికారుల బదిలీలు జరగబోతున్నట్లు డాక్టర్ బరిగెల శివ అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితుల దృష్ట్యా ఉన్నతాధికారుల మార్పు సంభవించబోతున్నట్లు విశ్వాసనీయ సమాచారాన్ని వ్యక్తపరిచారు. ప్రధానంగా ఐపీఎస్ ఆఫీసర్లు ఉన్నత స్థాయిలో బదిలీలు అవుతున్నట్లు సమాచారం. ఐఏఎస్ అధికారులను ఎక్కువ శాతం మార్చే ఆస్కారం ఉంటుండడం విశేషం. 17 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం ఇటు పోలీసు వ్యవస్థ అటు ఐఏఎస్ వ్యవస్థ పై ఆధారపడి ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నప్పటికీ అనుకున్న స్థాయిలో ఫలితాలను పొందుకోలేకపోవడంతో నమ్మకస్తులైన అధికారులను ప్రజాసేవ కోసం విశ్వాసంతో పని చేసే అధికారులను ప్రధాన శాఖల్లో ప్రధాన స్థానాల్లో నియమించుకొని ప్రజా పాలన ప్రభుత్వానికి పేరు తెచ్చి పెట్టే విధంగా పావులు కదుపుతున్నట్లు అధికార వర్గాల్లో చర్చ సాగుతుంది. రెవెన్యూ శాఖలో సీనియర్ ఐఏఎస్ అధికారులను ప్రధాన జిల్లాలలోని పరిపాలన అధికారులుగా నియమించే ఆస్కారం ఉంది అదేవిధంగా పోలీస్ శాఖలో ఉన్నతమైన మార్పులు జరగబోతున్నట్లు సమాచారం. ప్రధానంగా రాష్ట్ర పరిపాలన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వానికి పాలన కేంద్ర బిందువులైన పోలీస్ రెవెన్యూ శాఖల ఉన్నతాధికారుల బదిలీల మార్పులను జరిగించబోతున్నట్లు సమాచారం. అసెంబ్లీ సమావేశాలు పూర్తవుతుండడంతో బదిలీల కసరత్తును వేగవంతం చేసి తక్షణమే అమలుపరిచే యోచనలో ప్రభుత్వము ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల చర్చల సమాచారాన్ని జై భీమ్ సంస్థ చైర్మన్ తెలంగాణ సమాజానికి సమాచారమిచ్చారు.

# ట్రంప్ గ్రీన్‌ల్యాండ్ ఆరాటం

అమెరికా, జై భీమ్ న్యూస్ :

గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికా స్వాధీనం చేసుకోవడం తథ్యం అంటూ ట్రంప్ పదే పదే ప్రకటిస్తున్నాడు. రెండోసారి అధికారం చేపట్టగానే ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ఆపాలని, గాజాను తాము స్వాధీనం చేసుకుంటామని, పనామా జలసంధి పైన ఆధిపత్యాన్ని తామే చేపడతామని ప్రకటించాడు. ఆ యా దేశాల, ప్రజల సార్వభౌమాధికారాన్ని బేఖాతరు చేస్తూ ఇలా ఒక దేశాధినేత ప్రకటించడం అన్ని అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధం. ప్రపంచ శాంతికి, సహజీవనానికి భంగకరం. ఐనప్పటికీ వాటిని పట్టించుకోకుండా ట్రంప్ వ్యవహరించడం వెనుక కారణం ఏమిటి? అమెరికా అన్న దేశం ఏర్పడిందే స్థానిక తెగలను నాశనం చేయడం, ఆక్రమించుకోవడం ద్వారా. బలవంతుడిదే రాజ్యం అన్న ఆటవిక న్యాయం అమలు చేయడం సామ్రాజ్యవాదుల స్వభావం. అయితే అమెరికా దానికొక ముసుగు తొడిగింది. దాని పేరే జాతీయ భద్రత. తాజాగా 2020లో జారీ చేసిన ఇంధన చట్టంలో దేశ భద్రతకు అవసరమైన కీలక ఖనిజాల జాబితాను ప్రకటించారు. అంటే ఆ కీలక ఖనిజాలు ఎక్కడున్నా, ఏ దేశంలో ఉన్నా వాటిని స్వాధీనం చేసుకోవడం అనేది జాతీయ భద్రత పేరుతో సమర్థించుకోడానికి అమెరికా తయారైంది. మనం మామూలుగానైతే మన దేశానికి వెలుపలి నుండి కాని, ఆంతరంగికంగా కాని ప్రమాదం ఎదురైనప్పుడు దానిని భద్రతా సమస్యగా పరిగణిస్తాం. కాని అమెరికా తీరే వేరు. భద్రతా అవసరాల పేరుతో అది ఎప్పుడైనా, ఏ దేశం మీదనైనా దాడి చేయవచ్చు, అక్కడ ఏ సంపదనైనా స్వాధీనం చేసుకోవచ్చు. బైటకు మాత్రం ప్రపంచంలోని ప్రజాస్వామ్యాన్నంతటినీ కాపాడే రక్షకుడిని తానే అన్నట్టు పోజు పెడుతుంది. ఆ పేరుతో కూడా కుట్రలు సాగిస్తుంది. అమెరికన్ కార్పొరేట్ల పరిశ్రమల ఉత్పత్తులకు కావలసిన 50 రకాల ఖనిజాలను ఆ ఇంధన చట్టంలో పేర్కొన్నారు. వాటిలో కనీసం 12 ఖనిజాలు గ్రీన్‌ల్యాండ్‌లో లభిస్తాయి. రేర్ ఎర్త్స్‌గా పిలిచే ఖనిజాలు టైటానియం, లిథియం వంటివి ఆధునిక పరిశ్రమల్లో ముడి పదార్థాలుగా ఉన్నాయి. ఇవేవీ అమెరికాలో లభించవు. కాబట్టి అవి ఎక్కడ లభిస్తే ఆ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుని వాటిని కొనుగోలు చేయాలి. కాని అమెరికా రూటే వేరు. ఆ దేశాలనే తన నియంత్రణలోకి తెచ్చుకోడానికి, కుదరకపోతే ఆక్రమించుకోడానికి పూనుకుంటుంది. ఇప్పుడు గ్రీన్‌ల్యాండ్, ఉక్రెయిన్‌ల మీద అమెరికా దృష్టి సారించింది ఇందుకే. గ్రీన్‌ల్యాండ్ భూభాగంలో 1.5 శాతం, అంటే 35,000 చదరపు కి.మీ ప్రాంతంలో ఖనిజాల తవ్వకం, అన్వేషణ సాగుతోంది. ఆర్కిటిక్ ధృవ ప్రాంతానికి అతి దగ్గర్లో ఉంది గనుక ఎక్కువ భాగం మంచుతో కప్పబడి వుంటుంది. ధృవ ప్రాంతపు మంచు కరిగిపోవడం అంటే అది పలు ప్రకృతి వైపరీత్యాలకు దారి తీస్తుంది. అందుకే చాలా పరిమితంగానే అక్కడ ఖనిజాల వెలికితీతకు అనుమతులు ఇస్తున్నారు. గతంలో చమురు, సహజవాయువు నిక్షేపాల అన్వేషణకు అనుమతిచ్చినా, 2021 నుండి అటువంటి అనుమతులను నిలుపుచేశారు. భూతల ఉష్ణోగ్రతలు పెరిగిపోయే ప్రమాదం ఉన్నందువల్ల ఆ విధంగా నిర్ణయించారు. ఇప్పటివరకూ చేసిన అన్వేషణలను బట్టి చూస్తే గ్రీన్‌ల్యాండ్‌లో 4.4 ట్రిలియన్ల డాలర్ల విలువైన కీలక ఖనిజాల నిక్షేపాలు ఉన్నట్టు అంచనా తేలింది. అందులో 1.76 ట్రిలియన్ల విలువైన చమురు, సహజవాయువు నిక్షేపాలు ఉన్నాయి. వాటిని వెలికి తీయకుండా నిలుపు చేశారు. గతంలో అమెరికన్ కంపెనీలైన బిపి. షెవ్రాన్, షెల్ తదితర సంస్థలకు ఖనిజాల అన్వేషణకు అనుమతులు ఇచ్చారు. కాని తర్వాత పర్యావరణ రక్షణ ప్రాధాన్యత రీత్యా వాటిని పునరుద్ధరించడం మానివేశారు. ఇప్పటికీ బ్రిటన్‌కు చెందిన నాలుగు కంపెనీల కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. వాటి కాల వ్యవధి 2027తో ముగుస్తుంది. తమ ఇంధన అవసరాలను సౌర విద్యుత్తుతో తీర్చుకోడానికి గ్రీన్‌ల్యాండ్ సిద్ధపడుతోంది. ఇదే ట్రంప్ కంటగింపుకు కారణం అయింది. స్వయంగా గుత్త చమురు సంస్థల యజమాని అయిన ట్రంప్ పర్యావరణ లక్ష్యాలను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాడు. కాప్ శిఖరాగ్ర సమావేశాన్ని అమెరికా పట్టించుకోలేదు. ప్రపంచంలో ఉన్న సమస్త చమురు నిల్వలనూ తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని ఆరాటపడుతున్నాడు. వాస్తవానికి 1955లో అమెరికా గ్రీన్‌ల్యాండ్‌ను 100 మిలియన్ డాలర్లకు కొనేయడానికి బేరం పెట్టింది. ప్రస్తుత విలువ ప్రకారం అది 1.3 బిలియన్ డాలర్లు. అంటే గ్రీన్‌ల్యాండ్ మీద అమెరికన్ గుత్తాధిపతుల కన్ను అప్పటి నుంచీ పడిందన్నమాట. ఇక ఉక్రెయిన్ మీద అమెరికా ప్రేమకు కారణం అక్కడ అమెరికాకు కావలసిన 'కీలక ఖనిజాలు' చాలా పుష్కలంగా ఉండడమే. టైటానియం, యురేనియం, ఇల్మెనైట్ వంటి విలువైన, అరుదైన ఖనిజాల నిల్వలు ఉక్రెయిన్ భూభాగంలో ఉన్నాయి. వీటి విలువ 14.8 ట్రిలియన్ల డాలర్లు ఉంటుందని అంచనా. ఎలక్ట్రిక్ కార్ల బ్యాటరీల తయారీకి ఉపయోగించే గ్రాఫైట్ నిల్వలు అక్కడ 19 మిలియన్ టన్నులు ఉన్నాయి. 1990 వరకూ ఉక్రెయిన్ రష్యాలో అంతర్భాగంగా ఉండేది కనుక ఆ నిక్షేపాల జోలికి పోవడం సాధ్యం కాలేదు. ఆ తర్వాత రష్యాతో సన్నిహిత సంబంధాలు నెలకొల్పుకోడానికి పూనుకున్న ప్రభుత్వాన్ని కూలదోసి జెలెన్‌స్కీని అమెరికా, బ్రిటన్ ముందుకు తెచ్చి నిలబెట్టాయి. సామ్రాజ్యవాద దేశాలకు ఉక్రెయిన్‌లో ఉన్న కీలక ఖనిజసంపద తమను దాటి బైటకు పోనివ్వరాదన్న దుగ్ధ ఉంది. అందుకే రష్యాతో ఘర్షణను ఎగదోశాయి. వీళ్ళు ఈ తగువుల్ని రేగ్గొట్టుతూ వుంటే ఇంకోపక్క చైనా చల్లగా ప్రపంచంలోని రేర్ ఎర్త్స్ ఖనిజాల నిల్వలలో 75 శాతంపై తన పట్టు సంపాదించింది. అమెరికా ఆక్రోశం పెరిగిపోడానికి ఇది మరో కారణం. ఉక్రెయిన్-రష్యా యుద్ధం మరికొంత కాలం కొనసాగితే తాము చైనా కన్నా మరింత వెనుకబడి పోతామన్న భయం పట్టుకుంది. అందుకే యుద్ధాన్ని వెంటనే ఆపుచేయాలని జెలెన్‌స్కీని ట్రంప్ ఆదేశించాడు. యుద్ధాన్ని రెచ్చగొట్టడమైతే చేయగలిగారు కాని విరమింపజేయాలంటే అదంత తేలికైన వ్యవహారం కాదు కదా. ఎలాగో ఒకలా ఈ యుద్ధాన్ని త్వరగా ముగించి, ఆ తర్వాత ఉక్రెయిన్‌లోని ఖనిజ సంపదను చేజిక్కించుకోవాలని అమెరికా తొందరపడుతోంది. మరోపక్క బ్రిటన్, జర్మనీ తదితర దేశాలు తమ పొరుగునే ఉన్న ఉక్రెయిన్ నుండి ప్రయోజనాలు వస్తే గిస్తే తమకే ముందు దక్కాలన్న తాపత్రయంలో ఉన్నాయి. ఇంకో పక్క గ్రీన్ ల్యాండ్ జోలికి అమెరికా గనుక వస్తే "అది నాటో కూటమిలో సభ్యులైన దేశాల నడుమ యుద్ధానికి దారి తీస్తుంది" అంటూ డెన్మార్క్ పార్లమెంటు ప్రతినిధి ప్రకటించారు. అంటే యూరోపియన్ సామ్రాజ్యవాద, సంపన్న దేశాలు అమెరికా ఏకపక్ష వైఖరికి తలొగ్గడానికి సిద్ధంగా లేవని కనపడుతోంది. ఈ మొత్తం వ్యవహారంలో అమెరికా గనుక పైచేయి సాధిస్తే అది మొత్తం మానవాళి మనుగడనే ప్రమాదంలో పడవేస్తుంది. పర్యావరణానికి దిద్దుకోలేనంత హాని జరుగుతుంది. ఒకవేళ యూరప్ లోని అమెరికా మిత్రులు అమెరికా యత్నాలను అడ్డుకుంటే అది సామ్రాజ్యవాద దేశాల నడుమ ఘర్షణలను తీవ్రతరం చేస్తుంది. మొత్తం మీద ఈ వ్యవహారాన్ని ప్రపంచం యావత్తూ శ్రద్ధగా పరిశీలిస్తోంది.






# తెలంగాణకే తలమానికమైన ధర్మపురి నాటక సంస్థ

హైదరాబాద్(జై భీమ్ డెస్క్)



తెలంగాణలోనే మొదటిదిగా, తెలంగాణకే తలమానికంగా, ధర్మపురి పుణ్య క్షేత్రంలోని శ్రీ లక్ష్మనరసింహ నాట్య మండలి గత 88 సంవత్సరాలకు పైగా, కళామత ల్లికి ఎనలేని సేవలందిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. సనాతన ఆర్ష విద్యా సభ్యతా సంస్కృతులకు నిలయమైన ఈ క్షేత్రంలో, 1936 లో ప్రారంభమైన నాటక సంస్థ 3 తరాల నటులతో పలు పౌరాణిక సాంఘిక చారిత్రక నాటకాలు - నాటికలు ప్రదర్శిస్తూ రాష్ట్రంలోని పలు ప్రాంతాలు ప్రజాభిమానాన్ని చూర గొన్నది. గోదావరి తీరస్థ ప్రాచీన తీర్థము, పుణ్య క్షేత్రము అయిన ధర్మపురి పట్టణం, వేల సంవత్సరాల నుండి ఉజ్వల సాంస్కృతిక, వైదిక, నాగరికత, కలిగివున్న క్షేత్రంగా... ఆర్ష విద్యతో పాటు, సంగీతాది లలిత కళలకు నిలయంగా వాసికెక్కింది. తెలంగాణ ప్రాంతంలో సాంస్కృతిక చైతన్యం అంతగా లేక, స్తబ్దంగా ఉన్న రోజుల్లో, స్థానికుల సహకారంతో స్థాపించబడిన నాటక సంస్థ, తెలంగాణ లోనే మొదటిదిగా నిలువ కలిగింది. ఇది ప్రారంభం అయ్యే నాటికి తెలుగు భాషకు విలువ లేని "ఉర్దూ రాజభాష"గా గల నిజాం రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు... భారతీయ సంస్కృతికి వైద్యులకు కళలకు విలువ ఇవ్వని కేంద్ర ఆంగ్ల ప్రభుత్వం మరోవైపు, అననుకూల వాతావరణం ఉండేది. అయినా స్థానికుల అభిమానం, ధనం, సేవాభావం, ఈ సంస్థకు ఊపిరి పోసాయి. కీర్తిశేషులు కాసర్ల వెంకట రాజయ్య శిక్షణలో, దర్శకత్వంలో, తొలి తరం నటులు "సతీ సావిత్రి" నాటక ప్రదర్శనతో ప్రారంభించి, అనంతర కాలంలో వెను తిరిగి చూడకుండా, సుమారు పాతిక పౌరాణిక నాటకాలు... ద్రౌపతి వస్త్రాపహరణం, భక్త ప్రహ్లాద, శ్రీకృష్ణ తులాభారం, లవకుశ, భక్త రామదాసు, సతీ సక్కుబాయి, సతీ తులసి, శ్రీకృష్ణ రాయబారం, పాండవోద్యోగం వంటి అనేక నాటకాలు ప్రదర్శించారు. ఆరోజుల్లో ఈ నటులు ప్రదర్శించని పౌరాణిక నాటకమే లేదంటే అతిశయోక్తి లేదేమో. కాకెరి లక్ష్మీ కాంత శాస్త్రి, రొట్టె చంద్రశేఖరశాస్త్రి, సంగనభట్ల మాణిక్య శాస్త్రి, తెలంగాణ త్యాగయ్య చాచం కృష్ణయ్య, జగన్నగారి విశ్వనాథశాస్త్రి లాంటి ఉద్దండులు, వారి సరసన దెమ్మ బాలకృష్ణయ్య స్త్రీ పాత్ర ధారిగా తొలి తరం నటులు బహు ప్రశంసా పాత్రులు అయినారు. నాటక సంస్థ రథసారథులలో ఒకరైన కే. వీ. కేశవులు ( రాష్ట్ర మాజీ మంత్రి), 1946 లో మంచిర్యాలలో ఆంధ్ర సారస్వత పరిషత్తు మహా సభలలో, శ్రీకృష్ణ తులాభారం నాటకాన్ని ప్రదర్శింప చేయగా, సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంతరావు, స్థానం నరసింహా రావు, నార్ల వెంకటేశ్వరరావు వంటి ప్రముఖులు నాటకాన్ని కాంచి, బహుథా ప్రశంసించారు. తర్వాత కాలంలో దేవులపల్లి రామానుజరావు, కాళోజీ నారాయణరావు, పివి నరసింహారావు, స్థానం నరసింహారావు లాంటి మేధావుల ప్రశంసా పాత్రమైంది. స్థానిక దైవం లక్ష్మీ నరసింహ బ్రహ్మోత్సవాలలో, ప్రత్యేక ఓపెన్ థియేటర్ లో ప్రదర్శిత నాటకాలకు జనం టిక్కెట్టు కొని మరీ చూసేవారు. ఆ రోజుల్లోనే సొంత నాటక ప్రదర్శన శాల ఉండేది. రకరకాల సీనరీ పరదాలు, మేకప్ సామగ్రి, గదలు, కిరీటాలు, ఉయ్యాలలు, నిచ్చెనలు, ఫైర్ వర్క్స్, వగయిరా సకల హంగులతో అట్టహాసంగా ఉండేది. మొదటి తెరపై భారతమాత చిత్రపటం కలిగి ఉన్న ఈ సంస్థ ఆ రోజుల్లో పెద్ద సాహసమే చేసింది. ఎందుకంటే ఇది రాజ ద్రోహం కిందకు వచ్చేది. ఫైర్ వర్క్స్ లో యముని రాక, నారదుని మబ్బుల్లో ప్రయాణం, శిశు పాలుని శిరచ్ఛేదం, ప్రహ్లాదుని అగ్నిగుండంలో వేయడం, ద్రౌపదికి కృష్ణుడు చీరలు అందించడం, వంటి ఎన్నో అద్భుతాలను కశోజ్జల శివరామయ్య పర్యవేక్షణలో చూపారు. రెండవ తరం నటులు దశాబ్దకాలం ప్రదర్శన ఇవ్వగా, నాటి సీనియర్ నాయకులు దాద గారి కిషన్ రావు నిర్వహణలో, సంస్కృతాంధ్ర డిగ్రీ కళాశాలకు ప్రారంభ నిధుల సేకరణ గావించారు. గయోపాఖ్యానం నాటకం తెలంగాణ లోని చాలా ప్రాంతాల్లో రొట్టె విశ్వనాథశాస్త్రి, గుండయ్య శాస్త్రి, పెండ్యాల శంకర్, ఓజ్జల రామచంద్రం, నరసింహ చారి, గుండి హనుమాన్లు, భోగం పురుషోత్తం, కొరిడె నరహరి వంటి మేటి నటులతో ప్రదర్శించారు. మూడవ తరంలో పౌరాణిక నాటకాలతో పాటు వీరపాండ్య కట్ట బొమ్మన, వీర కాపయ, నాగమ నాయకుడు లాంటి చారిత్రక నాటకాలు పెక్కు సాంఘిక నాటకాలు ప్రదర్శనలను కొనసాగిస్తున్నారు. 1984 లో జిల్లా కలెక్టర్ కె ఎస్ శర్మ, 1991 లో కలెక్టర్ బన్వర్ లాల్ ఆహ్వానం మేరకు, వారి సమక్షంలో కరీంనగర్ కళాభారతిలో ప్రదర్శనలిచ్చి బహుమతులు అందుకున్నారు. 1989 లో తెలుగు విశ్వ విద్యాలయం నిర్వహించిన, సాంప్రదాయ పద్య నాటక పోటీలలో సూర్యాపేటలో "కట్టబొమ్మన" ప్రదర్శించారు. 2016లో వరంగల్ లో, వేణుమాధవ్ ఆడిటోరియంలో... అనంతరం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో.. ప్రదర్శన ఇవ్వడం జరిగింది. నిధులు ప్రోగు చేసి సొంత సామగ్రిని సమకూర్చు కున్నారు. ప్రస్తుత నటులలో కొందరు వీడియో, చలన చిత్రాలలో అవకాశాలు పొందారు. విద్యావేత్త విశ్రాంత ప్రాచార్యులు డాక్టర్ సంగనభట్ల నరసయ్య, బహుముఖ ప్రజ్ఞాశాలి, నటులు కొరిడె నరహరిశర్మ, కాకెర్ల దత్తాత్రేయ, ఎస్ రామకృష్ణయ్య, మునిగాల కిషన్ తదితరులు చారిత్రక నటులుగా మిగుల గుర్తింపు పొందారు. 1993 లో తెలుగు యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ పేర్వారం జగన్నాథం ద్వారా నిధులు పొంది, స్వర్ణోత్సవాలు జరిపి, గయోపాఖ్యానం నాటకం ప్రదర్శించి ముఖ్య అతిథిగా విచ్చేసిన సినీ దర్శకులు దివంగత బి. ఎస్. నారాయణ చేత కళాకారులకు సన్మానాలు చేయించారు. సావనీర్ విడుదల చేశారు. 1955 లో ఈ సంస్థ కళాకారులకు ఆంధ్ర నాటక పరిషత్తు 1983 లో ఆంధ్ర ప్రదేశ్ నాటక అకాడమీ కాకర్ల లక్ష్మీకాంత శాస్త్రికి, పెండ్యాల సీతారాములకు ఘనంగా సత్కారం చేశాయి. స్థానిక డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ నర్సయ్య నాటక రంగంలో చేసిన కృషికి గుర్తింపుగా గ్రామీణ కళా జ్యోతి అవార్డు లభించింది. నలుగురు వృద్ధ కళాకారులకు గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్ పథకాలను మంజూరు చేసింది. ఎనిమిదిన్నర దశాబ్దాలకు పైగా కళామ తల్లికి సేవ చేస్తూ సాంప్రదాయక పద్య నాటకాలను బ్రతికిస్తున్న అపురూప అరుదైన నాట్యమండలి 2017 ఏప్రిల్ 2,3 తేదీలలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.వీ. రమణాచారి, నాటి ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్, బీసీ కమిషన్ చైర్మన్ బీ. ఎస్.రాములు తదితర ప్రముఖులు హాజరు కాగా, 80 వసంతాల వేడుకలు ఘనంగా నిర్వహించు కున్నారు. ప్రస్తుతం నరహరి శర్మ ఆధ్వర్యంలో, నర్సయ్య పర్యవేక్షణలో, దత్తాత్రి నిర్వహణలో, రామకిష్టయ్య, చంద్రమౌళి, వెంకట రమణ, కిశోర్, మహేందర్, సురేశ్, బాలకృష్ణ, శేఖర్, నర్సింహమూర్తి, జన్మంచి నరసయ్య, వంశీ కృష్ణ, నరహరి, అమర్, అనిల్, రాజగోపాల్, విజయ్, శ్రీనివాస్, రాంకిషన్, సంజీవ్, సురేందర్, పుల్లయ్య శాస్త్రి లకు తోడు కాకెరి అరుణ, సంగనభట్ల ప్రతిభ తదితరులు స్త్రీ పాత్రలను పోషిస్తూ, పౌరాణిక చారిత్రక నాటకాల ప్రదర్శనలను కొన సాగిస్తున్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యం



**టీయూడబ్ల్యూజే (ఐజేయు) జాతీయ నాయకులు దాసరి కృష్ణారెడ్డి**

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

జర్నలిస్టుల సమస్యల సాధన కోసం టియుడబ్ల్యూజే (ఐజేయు) పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఐజేయు సీనియర్ జాతీయ నాయకులు దాసరి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో టీయూడబ్ల్యూజ్జే జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి అధ్యక్షతన జిల్లా యూనియన్ నూతన సభ్యత్వాల నమోదు కార్యక్రమం లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దాసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ముందుండి పోరాటం సాగిస్తున్న సంఘం టియుడబ్ల్యూజే మాత్రమే నని అన్నారు. ఆరు దశాబ్దాల యూనియన్ చరిత్రలో అక్రిడిటేషన్ లు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు సాధించి పెట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ నగరంతో సహా మండల కేంద్రాలలో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు, ఇండ్లు సాధించేందుకు పోరాడుతామన్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకునేందుకు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ సమస్యల సాధనకై జర్నలిస్టులకు అండగా టీయూడబ్ల్యూజ్జే నిలుస్తుందన్నారు. అర్హులైన జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల జారి, ఇతర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి అమలు పరిచేలా చర్యలు తీసుకుంటామన్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ కు మరే యూనియన్ సాటి రాదని గుర్తుచేసిన ఆయన దశాబ్దాల చరిత్ర ఉన్న యూనియన్ పై జర్నలిస్టులకు ఎంతో విశ్వాసం ఉందని వారి విశ్వాసానికి అనుగుణంగా జర్నలిస్టు బాధ్యులుగా పనిచేస్తామన్నారు. ఈ సందర్భంగా త్వరితగతిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ టీయూడబ్ల్యూజ్జే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, పెండెం వేణు మాధవరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు బొల్లారపు సదయ్య, జాతీయ కౌన్సిల్ సభ్యులు వల్లాల బుచ్చి రెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్దన్, వరప్రసాద్ ఎంఏ. నయీం, గన్ను సంతోష్, పులికంటి రాజేందర్, ముదిగిరి ఓదెలు, అల్లె రామారావు, ఖాదర్ పాషా, ఎం. రాజేంద్ర ప్రసాద్, రాంమోహన్, బి. శ్రీహరి, రాజు, కిరణ్ రెడ్డి, దామోదర్, ఎండి ఉస్మాన్ పాషా, తాండూరి గోపి తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ ట్రాఫిక్ పోలీసులకు ప్రశంసలు

**వాటర్ ఫ్లాస్కులను పంపిణీ చేసిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**



మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్

జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి వాటర్ ఫ్లాస్కులను పంపిణీ చేసి, వారి అంకితభావాన్ని ప్రశంసించారు. ప్రత్యేకంగా శాలువాలు కప్పి సన్మానించారు. అండర్ బ్రిడ్జి మూసివేయబడిన సమయంలో రైల్వే గేట్ సమీపంలో ట్రాఫిక్‌ను సమర్థవంతంగా పర్యవేక్షించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సేవలందించిన పోలీస్ సిబ్బంది అద్భుతమైన విధినిర్వహణను ప్రదర్శించారని ఎస్పీ ప్రశంసించారు. ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది కష్టపడి పనిచేస్తూ ప్రజా సంక్షేమం కోసం అంకితభావంతో సేవలందిస్తున్నారని వారి సేవలు అభినందనీయమైనవన్నారు. ఈ ఎండాకాలం లో సూర్యుడి తాపాన్ని ఎదుర్కుంటూ విధులు నిర్వహించడం చాలా కష్టం అని, నీరు ఎక్కువగా తాగుతూ వీలైనంత వరకు నీడలో ఉంటూ సందర్భానికి తగ్గట్టుగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, ఎస్ బి సీఐ చంద్రమౌళి, మహబూబాబాద్ టౌన్ సీఐ దేవేందర్, ఆర్ఐలు అనిల్, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి రజినికి మాతృ వియోగం

**బండి సారమ్మకు నివాళులర్పించిన దళిత నాయకులు, రాజకీయ నాయకులు, కులసంఘులు**



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

హసన్ పర్తి మండలం బైరాన్ పల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బండి రజినికుమార్ మాతృమూర్తి బండి సారమ్మ మంగళ వారం రాత్రి శివైక్యం పొందగా వారి భౌతికకాయానికి ఘన నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కాందారి విద్యాసాగర్, నాయకులు అంకేశ్వరపు రాంచందర్, పుట్ట రవి ఎంఆర్పిఎస్, మాడుగుల నర్సయ్య, సారయ్య, గరిగే అనిల్, అంకుస్ రవి కుమార్, బన్న ఐలయ్య, మంద వీరాస్వామి, సూరసి కృష్ణ, గౌర్రె రమేష్, దండ్రే శ్రీను, మన్నె నాగరాజు ఎంఆర్ఓ, కాందారి రఘు(గౌరయ్య), మహేందర్, అనిల్ కాందారి, చాతల్ల సదానందం, శ్రీనివాస్, రాజు, జీవన్ రెడ్డి, జోరుక పూల, కేతపాక సునీత రాజు, సంఘాల విక్టరీ బాబు, కేయూ ముఖ్య నాయకులు, రాజకీయ నాయకులు, ఇతర సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మైనారిటీ గురుకుల పాఠశాలలో వసతులను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్



కాజీపేట మండలం కడిపి కొండ పరిధిలో ఉన్న తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలోని వసతులను హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలలో విద్యార్థుల కోసం వండిన భోజన పదార్థాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. అదేవిధంగా స్టోర్ రూమ్ లో భద్రపరిచిన బియ్యం సంచులు, వంట నూనెలు, ఆహార పదార్థాలను పరిశీలించారు. గురుకుల పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం , ఇతర ఆహార పదార్థాలను విద్యార్థులకు అందిస్తున్నారా అని అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనం, వసతి సదుపాయాలు ఉండాలని అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులు, పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులకు సూచించారు.

## రూ.100 కోట్ల చిట్టీల సొమ్ముతో పరారైన పుల్లయ్య బెంగళూరులో అరెస్ట్

**చిట్టీల పేరిట రూ.100 కోట్లకు టోకరా వేసిన పుల్లయ్య**

**హైదరాబాదులో ఇల్లు ఖాళీ చేసి పరారీ**

**దాదాపు 2వేల మంది నుంచి చిట్టీలు వసూలు సీసీఎస్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధితులు**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

గత నెలలో హైదరాబాదులో పుల్లయ్య అనే వ్యక్తి రూ.100 కోట్ల మేర చిట్టీల సొమ్ము వసూలు చేసి పరారైన సంగతి సంచలనం సృష్టించింది. దాదాపు 2 వేల మంది నుంచి అతడు చిట్టీల పేరుతో నగదు వసూలు చేసి, తిరిగి చెల్లించకుండా పారి పోవడంతో బాధితులు లబోదిబోమన్నారు. అతడిపై హైదరాబాద్ సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు... ఎట్టకేలకు చిట్టీల పుల్లయ్యను బెంగళూరులో అరెస్ట్ చేశారు. అతడితోపాటు రామాంజనేయులు అనే వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నారు. వారి ద్దరినీ బెంగళూరు నుంచి హైదరాబాద్ తరలించారు. పుల్లయ్య స్వస్థలం అనంతపురం జిల్లా చందన లక్ష్మీపల్లి గ్రామం. హైదరాబాదులోని ఎస్సార్ నగర్ లో చిట్టీల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. రూ.5 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు చిట్టీలు నిర్వహిస్తుంటాడు. మొదట్లో చెల్లింపులు సక్రమంగా జరపడంతో ఖాతాదారులు మరింత పెరిగారు. ఇదే అదనుగా, అందినకాడికి వసూలు చేసుకుని ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోయాడు. 18 ఏళ్ల క్రితం నగరానికి వచ్చిన అతడు మొదట్లో అడ్డ మీద కూలీగా పనిచేశాడు. స్థానికులతో పరిచయాలు పెంచుకుని క్రమంగా చిట్టీల వ్యాపారంలో దిగాడు.

## నల్ల సముద్ర జలాలపై రెండు ఉక్రెయిన్ డ్రోన్‌ల కూల్చివేత

మాస్కో : రక్షణ దళాలు నల్ల సముద్ర జలాలు సహా వివిధ ప్రాంతాలపై ప్రయోగించిన తొమ్మిది ఉక్రెయిన్ డ్రోన్‌లను కూల్చివేసినట్లు రష్యా రక్షణ శాఖ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. మంగళవారం రాత్రి కూల్చివేసిన డ్రోన్‌లలో రెండు నల్ల సముద్రం జలాలపై ఉన్నాయని పేర్కొంది. రష్యా సరిహద్దు ప్రాంతమైన బెల్గోరోడ్‌లోని ఒక అపార్ట్‌మెంట్ భవనంపై జరిగిన డ్రోన్ దాడిలో ఒక పౌరుడు గాయపడ్డారని బెల్గరోడ్ ప్రాంత గవర్నర్ వ్యాచెస్లావ్ గ్లాడ్కోవ్ తెలిపారు. ఆ వ్యక్తి తలకు గాయమైందని, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని అన్నారు. దాడిలో భవనానికి కూడా స్వల్ప నష్టం వాటిల్లినట్లు గ్లాడ్కోవ్ టెలిగ్రామ్‌లో పేర్కొన్నారు. అయితే ఈ డ్రోన్లు నల్లసముద్రాన్ని లక్ష్యంగా చేసుకున్నాయా లేదా జలాలపై ఎగురుతున్నాయా అనే అంశంపై స్పష్టత లేదు. ఎన్ని డ్రోన్లను కూల్చివేశాయి అని మాత్రమే రక్షణ శాఖ నివేదించింది. నల్లసముద్రంపై, ఇంధన లక్ష్యాలపై దాడులను నిలిపివేయడానికి రష్యా, ఉక్రెయిన్‌లతో అమెరికా మంగళవారం వేర్వేరు ఒప్పందాలను కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. మాస్కోపై కొన్ని ఆంక్షలను ఎత్తివేయడానికి కూడా అంగీకరించింది. నల్లసముద్రంపై ఒప్పందాలు ఎప్పుడు, ఏవిధంగా అమల్లోకి వస్తాయనే అంశంపై స్పష్టత లేదు.

# పంచాయతీ ఎన్నికలపై కొనసాగుతున్న సస్పెన్స్

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల్లో పోటీకి ముందుకు వస్తారా.. లేక వెనుకంజ వేస్తారా అనే సందిగ్ధం నెలకొంది.

**ఇదిగో.. అదిగో అంటూ ఊరిస్తున్న పంచాయతీ ఎన్నికలు...**

పంచాయతీల్లో పాలన ముగిసిన 13 నెలలు పూర్తవుతున్నా ఇప్పటికీ గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడం తో పోటీలో ఉంటామని ఆశలు పెట్టుకున్న ఆశావహులు ఆలస్యం అవుతుండడం, ప్రస్తుత పరిస్థితులను బట్టి కాస్త వెనుకంజ వేస్తున్నట్టుగా అర్థమవుతుంది. అంతేకాకుండా గతంలో పనిచేసిన సర్పంచులు ఆయా గ్రామాల్లో చేసిన పనులకు ఇప్పటివరకు బిల్లులు రాకపోవడంతో అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారు. దీనికి తోడు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఖజానా ఖాళీగా ఉండటంతో రానున్న నూతన పంచాయతీ పాలకవర్గాలకు కూడా నిధులు వచ్చే పరిస్థితి లేకపోవడంతో పోటీకి వెనుకంజ వేయడానికి ఇదో కారణంగా కూడా అనుకుంటున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి పోటీ చేసి తీరా గెలిచాక ప్రభుత్వం నిధులు ఇవ్వకపోతే తమ పరిస్థితి ఏంటి..? అని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఒక్కో సర్పంచ్ సుమారు 20 లక్షల నుంచి కోటి రూపాయల వరకు పనులు చేసి బిల్లుల కోసం కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారు. బిల్లుల కోసం అధికారులను, ప్రజాప్రతినిధులను అడిగితే ప్రభుత్వ ఖజానా ఖాళీగా ఉందని, ప్రస్తుతం బిల్లులు ఇచ్చే పరిస్థితి లేదని ముఖం ముందే చెబుతుండడంతో మాజీ సర్పంచులు ఆందోళన చెందుతున్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని రానున్న పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయడానికి చాలామంది వెనకడుగు వేస్తున్నట్లుగా తెలుస్తోంది.

**గ్రామాల్లో పడకేసిన పాలన...**

గ్రామ పంచాయతీల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజల దరికి చేర్చడంలో ముందుండే సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు లేకపోవడంతో గ్రామాల్లో పాలన పడకేసింది. ప్రజలు ఏదైనా తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలంటే స్థానికంగా ఉండే ప్రజాప్రతినిధుల అవసరం చాలా ఉంటుంది. అయితే వార్డు సభ్యుల నుంచి మొదలుకొని జడ్పీ చైర్మన్ వరకు కూడా ఎవరు ప్రజాప్రతినిధులు లేకపోవడంతో వారు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**పట్టించుకునే వారే లేరని ఆవేదన..**

పంచాయతీ ఎన్నికల్లో పోటీ విషయం పక్కన పెడితే అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు క్యాడర్ కు దూరంగా ఉంటున్నారని కార్యకర్తలు ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు తీవ్ర వేదనకు గురవుతున్నారన్న ప్రచారం సాగుతోంది. గత ఎన్నికల్లో ఓటమి పాలైనా బీఆర్ఎస్ కార్యకర్తలు పార్టీని విడిచి వెళ్ళలేదు. అయినా వారిని ఏకతాటిపైకి తెచ్చి దూరం కాకుండా చేసుకోవడంలో ముఖ్య నాయకులు విఫలమవుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీలో కూడా ఇదే పరిస్థితి ఉందని, బయటకు చెప్పుకోలేని స్థితిలో ఉన్నామని కిందిస్థాయి క్యాడర్ చెప్పుకుంటున్నారు. ఈ క్రమంలో ధైర్యంగా పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయలేని పరిస్థితి ఉందన్న భావన కిందిస్థాయి క్యాడర్ లో ఉందన్న ప్రచారం సాగుతోంది.

**అభివృద్ధికి నిధులు వచ్చేనా...**

ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఖజానా ఖాళీగా ఉండటంతో రానున్న పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన ప్పటికీ గ్రామాల అభివృద్ధికి నిధులు వస్తాయో... రావో.. అనే సందిగ్ధంలో ఆశావాహులు ఉన్నారు. పోటీ చేసి గెలుపొందాక తీరా ప్రభుత్వం నుంచి నిధులు రాకపోతే ప్రజల వద్ద తమ పరిస్థితి ఏమిటని చర్చించుకుంటున్నారు. ఇప్పుడున్న పరిస్థితులే ప్రభుత్వం వద్ద ఉంటే నిధులు వస్తాయనే గ్యారెంటీ లేదని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.



## మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా**



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి వైవి.గణేష్, సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమాలు పేర్కొన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో గంజాయి కేసులతో పాటు గంజాయి ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై వివిధ శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, డిసిపి షేక్ సలీమా మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయించే వారిపై, వినియోగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సినిమా హాళ్లలో కూడా మత్తు పదార్థాల నియంత్రణకు స్లైడ్స్ వేసే విధంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి చర్యలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాల నిర్వహించాలన్నారు. అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడంతో పాటు విస్తృత ప్రచారం చేపట్టేందుకు క్రీడా, ఇతర రంగాలలోని సెలబ్రిటీలతో గంజాయి, ఇతరమత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై విస్తృత ప్రచారాన్ని చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, డీఎంహెచ్ఓ అప్పయ్య, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, హనుమకొండ, కాజీపేట ఏసీపీలు దేవేందర్ రెడ్డి, తిరుమల్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# పర్యావరణ సమతుల్యతను పెంపొందించాలి









**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**
**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**
**పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హనుమకొండలో బుధవారం రోజున ఇంటర్ డిసిప్లినరీ మెటీరియల్స్ సైన్స్ ఫర్ సస్టేనబుల్ ఎనర్జీ అండ్ ఎన్విరాన్మెంట్ (ఎన్ సి ఐ ఎం ఎస్ ఎస్ ఈ ఈ -2025) అనే అంశంపై రెండు రోజుల నేషనల్ కాన్ఫరెన్స్ ప్రారంభమైంది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ డా. బి.చంద్రమౌళి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సదస్సులో ప్రసంగిస్తూ ఆధునిక ప్రపంచంలో సుస్థిరాభివృద్ధి సాధించుటకు వివిధ రకాల శక్తి వనరులను సంరక్షించుకోవడానికి, పర్యావరణ సమతుల్యతను పెంపొందించాలని, దాని కోసం మెటీరియల్ సైన్స్ దోహద పడుతుందని అన్నారు. నూతన ఆవిష్కరణలు సృజనాత్మక ఆలోచనావిదానాలతో సుస్తిరాభివృద్ధిలో భాగం కావాలని, వివిధ రకాల నైపుణ్యాలను వినియోగించుకొని లెర్న్ ఇట్ బై డూ ఇట్ అనే భౌతిక శాస్త్ర భావన ద్వార అవకాశాలను అందిపుచ్చుకొని విద్యార్థులు ప్రగతి పథంలో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ కళాశాలను సందర్శించి కళాశాల గురించి ప్రస్తావిస్తూ నాక్ ఏ ప్లస్ ప్లస్ లేదా ఎక్సలెన్స్ గ్రేడ్ రావడానికి కావలసిన అన్నిరకాల వసతుల కల్పన,ముఖ్యంగా కళాశాల అదనపు తరగతి గదులు, కళాశాలకు కావలసిన పోటీ పరీక్షల పుస్తకాల ఏర్పాటు, కళాశాలలో బొటానికల్ గార్డెన్ నిర్మాణం , విద్యార్థులకు వైద్య వసతి,సోలార్ ఎనర్జీ కల్పన,మంచినీటి సౌకర్యం, ఇంకుడు గుంతల ఏర్పాటు, అడ్వాన్స్ కంప్యూటర్ లాబ్ ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తామనీ అట్లాగేకళాశాల వసతి గృహం పై అదనపు అంతస్తు నిర్మాణం కోసం సంబంధిత అధికారులు మరియు ప్రభుత్వంతో మాట్లాడి సహాయం చేస్తామని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మెటీరియల్ సైన్స్ లో నూతన ఆవిష్కరణల ద్వార వివిధ శక్తి వనరులను, పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని అన్నారు. వరంగల్ ఎన్ఐటీ ఫిజిక్స్ ప్రొఫెసర్ డి.హరినాథ్ కాన్ఫరెన్స్ లో కీలకోపన్యాసం చేస్తూ మెటీరియల్ సైన్స్ ను వినియోగించుకొని వివిధ రకాల ప్రాణుల ఆకారాల మాదిరితో బుల్లెట్ ట్రెయిన్, అత్యాధునిక వాహనాలను తయారుచేయడం జరిగిందన్నారు. సదస్సు కన్వీనర్, అర్గనైజింగ్ సెక్రటరీ డా. పి.అరుణ జాతీయ కాన్ఫరెన్స్ యొక్క ప్రాధాన్యతను తెలియస్తూ పర్యావరణ స్పృహ సుస్తిరాభివృద్దిలో నూతన సాంకేతికతలో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ఉపయోగపడుతున్నాయని అన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన వరంగల్ ఎన్.వై.కె డిప్యూటీ డైరెక్టర్ సి.హెచ్ అన్వేష్ మాట్లాడుతూ వివిధ రకాల స్కిల్స్ పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు శాస్త్ర విజ్ఞాన రంగంలో అగ్రగామిగా నిలవాలనీ, ఎలాన్ మస్క్ లాంటి ప్రపంచ దిగ్గజాల ఆలోచనా ధోరణిని అలవర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా అతిథులు ఫిజిక్స్ జాతీయ సదస్సు నిర్వాహకులను అభినందించారు. ఈ సదస్సులో 120 మంది రాసిన పరిశోధక పత్ర వ్యాసాలను ఐ.ఎస్.బి.ఎన్ తో సావనేర్ ను కలెక్టర్ అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. తదనంతరం అతిథులను పుష్పగుచ్ఛం, శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. వివిధ కళాశాలల నుండి వచ్చిన ఉపన్యాసకులు, పరిశోధకులు, ఔత్సాహికులు టెక్నికల్ సేష్షన్ లో తమ పరిశోధన పత్రాలను సమర్పించారు. ప్రత్యేకమైన ప్రదర్శనను ఏర్పాటు చేయగా ఇది అందరినీ అలరించింది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, కో కన్వీనర్ ఈ. కవిత, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, అకడమిక్ కో ఆర్డినేటర్ డా. ఎం.అరుణ, అధ్యాపకులు హెప్సిబా, ప్రవీణ్ కుమార్, పద్మ, సుజాత, మధు, సారంగపాణి, రత్నమాల, సునీత, శ్రీలత, ఉదయశ్రీ, ప్రశాంతి, లక్ష్మీకాంతం, యుగంధర్, రాజు, రమేశ్ కుమార్, రాజిరెడ్డి, రాజేశ్వరి, మమత, బాలరాజు, లకన్ సింగ్, సుభాషిణి, సుమలత, సమత, సురేష్, రాజ్ కుమార్, భారతి,కృష్ణ, మరియు భోధన బోధనేతర సిబ్బంది, ఇతర కళాశాలల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోవిందరాజు స్వామి బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో గోవిందరాజు స్వామి (గోవిందాద్రి) దేవాలయంలో మే 6 నుండి 26 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ. తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ ఆలయ ప్రధాన అర్చకులు వరియోగుల శ్రీనివాస స్వామితో కలిసి ఆవిష్కరించారు. మంత్రి ఏకైక పుత్రిక కొండా సుష్మిత పటేల్ జన్మదినం సందర్భంగా వేద ఆశీర్వచనం నిర్వర్తించడం జరిగినది.. ఈ సందర్భంగా ఆలయ అర్చకులతో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలకు తగిన ఏర్పాట్లు చేయడానికి వరంగల్ మహానగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తనాజీ వాకుడే తో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదతో సంప్రదింపులు జరిపి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. విద్యుత్ అలంకరణ, పారిశుద్ధ్యమ ఏర్పాట్లు, మంచినీటి సౌకర్యం, పోలీస్ ఫికెటింగ్, ఏర్పాటు చేయిస్తామని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేస్తామని రథం కొరకు నేను గతంలో గది ఏర్పాటు చేశానని ఆ రథం మళ్లీ ఆ రూమ్ నుండి బయటకి తీసుకొచ్చి నగరవ్యాప్తంగా రథోత్సవం నిర్వహించాలని స్థానికంగా ఉన్న భక్తులు ముదిరాజ్ కులస్తులు స్వచ్ఛందంగా రథోత్సవంలో పాల్గొనాలని సూచించారు. అదేవిధంగా గోవిందరాజస్వామి దేవాలయాన్ని ఆర్థికంగా పరిపుష్టి కలిగిన ఆలయాలకు అడాప్ట్ చేసి ప్రస్తుతం అక్కడ పనిచేస్తున్న అర్చకులకు వేతనాలు వచ్చే విధంగా అదేవిధంగా ధూపదీప నైవేద్యాలు జరిగే విధంగా దేవాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ శ్రీధర్ తో మాట్లాడి నివేదిక కోరుతామని జిల్లా దేవాదాయ శాఖసహాయ కమిషనర్ రాముల సునీతతో మాట్లాడి సమగ్రమైన నివేదిక కోరుదామని మంత్రిగారు పేర్కొన్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్ పై రెండు కేసులు నమోదు

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రెండు కేసు నమోదయ్యాయి. నల్లగొండ జిల్లాలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ రజిత ఫిర్యాదు మేరకు నకిరేకల్ పోలీసులు కేటీఆర్ పై ఈ కేసులు నమోదు చేసారు. తెలంగాణలో పదో తరగతి పరీక్షల్లో పేపర్ లీక్, మాస్ కాపీయింగ్ వ్యవహారంలో నిందితులతో తమకు సంబంధాలు ఉన్నాయంటూ తమపై కేటీఆర్ ట్వీట్ చేశారని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ చౌగోని రజిత ఆరోపించారు. కేటీఆర్ ట్వీట్ ను ఉపయోగించి%ా% బీఆర్ఎస్ సోషల్ మీడియాలో తమపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ రజిత%ా% కేటీఆర్‌పై ఫిర్యాదు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు చిట్ల ఆకాష్ తన డ్రైవర్ అంటూ తప్పుడు ప్రచారం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనితో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ రజిత ఫిర్యాదు మేరకు నకిరేకల్ పోలీసులు కేటీఆర్‌తో పాటు సోషల్ మీడియా ఇంచార్జి మన్నె క్రిశాంక్, కొణతం దిలీప్ కుమార్ లపై రెండు వేర్వేరు కేసులు నమోదు చేసారు.

## స్కానింగ్ సెంటర్ లను ఆకస్మిక తనిఖీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అప్పయ్య

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కమిషనర్ కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు స్కానింగ్ సెంటర్ లలో లింగ నిర్ధారణ పరీక్షలు, బ్రూణహత్యలకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లాలో బుధవారం హన్మకొండ డిఎంహెచ్ఓ డాక్టర్. ఏ. అప్పయ్య ప్రత్యేక బృందంతో కలసి తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో రికార్డులు, సర్టిఫికేట్ లు స్కాన్నింగ్ మెషిన్ లు ఫామ్ ఎఫ్ ఆన్లైన్, ఆఫ్ లైన్ రికార్డులు చూడటం జరిగింది. పిసి, పిఎన్డిటి అండ్ ఎంటిపి ఆక్ట్ ప్రకారం నిభంధనలు ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని ధరల పట్టిక, గర్భిణీల పూర్తి వివరాలు, రిఫర్ చేసిన డాక్టర్ వివరాలు రికార్డ్ లలో నమోదు చేయడంతో పాటు ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. సందర్శకులకు కనిపించే విధంగా వెయిటింగ్ హాల్ మరియు స్కాన్ రూమ్ లో లింగ నిర్ధారణకు సంబ%శీ%ధించిన బోర్డును అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలన్నారు. స్కాన్ రిపోర్టులను, స్కాన్ ఇమేజ్ లను 2 స%శీ%.లు భద్రపరచాలన్నారు. సంతాన సాఫల్య కేంద్రాలు ఆర్ట్ చట్టానికి లోబడి పని చేయాలన్నారు. ఎంటీపి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు మాత్రమే నిభంధనలకు లోబడి అబార్షన్స్ చేయాలనీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు లేకుండా అర్హత లేని డాక్టర్లు అబార్షన్స్ చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీలో గమనించిన లోపాలను అనుసరించి నోటిస్ లు జారీ చేయడం జరుగ్తుందన్నారు. ఎవరైనా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి.సి.పి.ఎన్.డి.టి ఆక్ట్ లకు విరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపైన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్. ఏ. అప్పయ్య, జిఎంహెచ్ ప్రొఫెసర్ డాక్టర్ రాజేశ్వరి, ఎంసిహెచ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మంజుల, మహిళా శిశు సంక్షేమ శాఖ సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ హైమవతి, వరంగల్ కమిషన రేట్ భరోసా సెంటర్ నుండి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు బోయిన మంగ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆకస్మిక తనిఖీ

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు**



**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ వర్ధన్నపేట -1 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో పర్యటించి వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలన్నారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరినారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలన్నారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించారు. కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని, వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచనలు చేయడం జరిగినది. సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయన్నారు. ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటువ్యాధులు కొరకు ప్రజలలో అవగాహన కల్పించాలని, ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని కోరినారు. ఎండాకాలంలో ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో, ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఓఆర్ఎస్ కార్నర్ పెట్టాలని, గడువు దాటి పోయిన మందులు ఏమైనా ఉంటే వెంటనే వాటిని డిస్పోజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లెదవ ఖానా డాక్టర్ మౌనిక, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఎల్డి కంప్యూటర్ నాగరాజు, స్వర్ణకుమారి ఆరోగ్య పర్య వేక్షకురాలు, మంజుల ఆరోగ్య కార్యకర్త, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో అమ్మకు వందనం

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**




గ్రేటర్ వరంగల్ కాజీపేటలోని నారాయణ ఈ టెక్నో పాఠశాలలో అమ్మకు వందనం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జోనల్ డి.జి.ఎం. రిజ్వాన ఇమ్రాన్ హాజరైనారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి వారి గొప్పతనాన్ని వివరించారు. ఈ సందర్భంగా డిజిఎం మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థలు చదువుతో పాటు గా తల్లిదండ్రుల మానవత విలువల ప్రాముఖ్యతను తెలుసుకొనే విధంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న నారాయణ యాజమాన్యాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఆర్.ఐ. ములుపొజు శ్రీనివాసాచారి, జోనల్ కో ఆర్డినేటర్ సాయికృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేజావత్ అనిత, అకాడమిక్ డీన్ బండి రాకేష్, ఉపాధ్యాయులు హాఫీజ్, శ్రీదేవి, భారతి, ఉమా, గాయత్రి, హ్యారీ రాజన్, ఘనశ్యామ్, వీరన్న, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ భవనం కూలి ఏడుగురు మృతి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలో బుధవారం మధ్యాహ్నం ఘోర విషాదం చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న భారీ భవనం నేల కూలింది. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. భద్రాచలం పుణ్యక్షేత్రంలోని పంచాయతీ కార్యాలయం సమీపంలో నిర్మాణంలో ఉన్న భారీ భవనం ఒక్క సారిగా కుప్పకూలిపోయింది. ఆరు అంతస్తుల భవనం పూర్తిగా కూలిపోయింది. నిర్మాణంలో ఉన్న భవనం నాణ్యత లోపంతో కూలిన ట్టుగా భావిస్తున్నారు. ప్రమాద సమయంలో అందులో పనిచేస్తున్న కూలీలు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.ఈ ఘటనతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సమీప ఇళ్లలోని ప్రజలు ప్రాణ భయంతో బయటికి పరుగులు తీశారు. ఏం జరుగుతుందో తెలియక ఆందోళనకు గురయ్యారు. వెంటనే ప్రమాద సమాచారాన్ని పోలీసులకు చేరవేశారు. అక్కడికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు ప్రారంభించారు. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. భవనం కూలిన ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల్లో విషాదఛా యలు అలుముకున్నాయి.

## పర్యావరణ సహితమైన జనపనారు బ్యాగ్‌ల తయారిపై శిక్షణ

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వ విద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, మామునూరులో డా. రాజన్న, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ఆధ్వర్యంలో షెడ్యూల్డు కులాల మహిళలకు పర్యావరణ సహితమైన జనపనారు బ్యాగ్ ల తయారిపైన నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి ఆధ్వర్యంలోని జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థ ఆర్థిక సౌజన్యంతో ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి ముఖ్య అతిథిగా భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి జాతీయ వ్యవసాయ పరిశోధనా యాజమాన్య అకాడమీ హైద్రాబాద్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ ముఖ్య అదితిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా, డాక్టర్ గోపాల్ లాల్ పర్యవరణ సహిత జనప నార బ్యాగ్ ల తయారీ పై ప్రసంగిస్తూ, ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా స్థానిక మహిళలకు, యువతకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. అలాగే స్వయం సహాయ గ్రూపులకు ఆర్థిక బలం ఇవ్వడం, సమాజంలో సుస్థిరమైన మార్పులు తీసుకువస్తుందని అన్నారు. మార్కెట్ కూడా స్థానికంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మమునూరు కృషి విజ్ఞాన కేంద్రం వరంగల్ జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాలలో ప్రశంసనీయ సేవలు అందిస్తున్నారు. డా. రాజన్న ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాట్లాడుతూ ప్రజలకు జూట్ బ్యాగ్ తయారీ శిక్షణ ఇచ్చి, పర్యావరణ అవగాహన పెంచడం, అలాగే స్థిరమైన ఉపాధి అవకాశాలు అందించడం అనే లక్ష్యంగా కృషి విజ్ఞాన కేంద్రం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ డా. విజయేంద్ర రెడ్డి, డా. అరుణ్ జ్యోతి, డా. సౌమ్య, డా. రాజు ఇతర మహిళా ట్రైనీస్ పాల్గొన్నారు.



# ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా (నర్సంపేట) జై భీమ్ న్యూస్**

ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. గురువారం నర్సంపేట మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ఎల్ఆర్ఎస్ క్రింద క్రమబద్ధీకరణకు చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 26 ఆగస్టు 2020 కు ముందు రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్లు, లే అవుట్ల క్రమబద్ధీకరణ ఈ నెల 31తో ముగుస్తున్నందున దరఖాస్తుదారులు త్వరితగతిన ఫీజు చెల్లించి 25 శాతం రిబెట్ పొందవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ప్లాట్ల క్రమబద్ధీకరణకు వచ్చిన దరకాస్తుదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకొగా అధికారులు బాగా స్పందిస్తున్నారని వారు తెలిపారు. నర్సంపేట మునిసిపల్ పరిధిలో 5732 మంది దరకాస్తు చేసుకోగా 2271 క్రమబద్ధీకరణకు మంజూరు చేయగా, 293 మంది ఫీజు చెల్లించారని, 186 మందికి క్రమబద్ధీకరణ పత్రాలు అందజేయడం జరిగిందని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. ఈ సదావకాశాన్ని వినియోగించుకొని దరఖాస్తు దారులు సకాలంలో లే అవుట్ల క్రమబద్ధీకరణ చేయించుకోవాలని తెలిపారు. దరఖాస్తు దారులు రుసుము చెల్లించిన 48 గంటల్లోగానే ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సంధ్య, టిపిఓ వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.





# వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి చొరవతో నగర ప్రజలకు ఊరట

**ఆస్తి పన్నుపై వడ్డీ బకాయిలలో 90% రాయివన్ టైమ్ సెటిల్‌మెంట్ మాఫీ చేస్తూ ఉత్తర్వులు**

**ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన నగర ప్రజలు**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్‌కు కూడా ఆస్తి పన్నుపై వడ్డీ బకాయిలలో 90% రాయితీ వన్ టైమ్ సెటిల్‌మెంట్ చేయాలంటూ శాసన సభలో లేవనెత్తిన వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి.. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ లాగే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ కు ఆస్తి పన్నుపై వడ్డీ బకాయిలలో 90% రాయితీ వన్ టైమ్ సెటిల్‌మెంట్ ఇస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని కోరిన నాయిని రాజేందర్ రెడ్డి. ఇప్పటి వరకు ఈ వన్ టైం సెటిల్మెంట్ కేవలం గ్రేటర్ హైదరాబాద్ కు మాత్రమే అందుబాటులో ఉండేది. రాష్ట్రంలోని ఇతర పట్టణ స్థానిక సంస్థలకు ఓటీఎస్ పథకానని విస్తరించాలని ప్రభుత్వానికి అభ్యర్థనలు వచ్చాయి. నాయిని అసెంబ్లీలో ప్రస్తావించిన తర్వాత సమర్థించిన అందరు శాసన సభ్యులు. ఈ అంశంపై సానుకూలంగా స్పందించి రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలు ఆస్తిపై 90 % శాతం బకాయి వడ్డీని మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువులు జారి చేసింది. ప్రభుత్వం ఈ విషయాన్ని మరితగా సమీక్షించి రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలకు ఓటీఎస్ సౌకర్యన్ని ప్రభుత్వం విస్తరించాలని నిర్ణయించింది. దీని ప్రకారం ఆస్తి పన్నుపై వడ్డీ బకాయిలలో 90% రాయితీ వన్ టైమ్ సెటిల్‌మెంట్ ఇస్తూ ఉత్తర్వులు జారి చేసిన మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్. జి.ఓ.లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ (జిడబ్ల్యూఎంసి) లోని వన్ టైం సెటిల్మెంట్ పథకం కింద అన్ని ఆస్తులకు సంబంధించి పన్ను చెల్లింపు దారుడు 2024 %-% 2025 ఆర్థిక సంవత్సరం వరకు ఆస్థి పన్ను బకాయిల సూత్రప్రాయ మొత్తాన్ని మరియు పేరుకుపోయిన బకాయిలపై 10% వడిని ఒకేసారి చెల్లిన్చినట్లయితే ఆస్తి పన్నుపై 90 శాతం పేరుకుపోయిన బకాయి వడ్డీని మాఫీ చేయడానికి ప్రభుత్వం ఉత్తరువులు జారి చేసింది.




# కేంద్ర గ్రంథాలయ నూతన మెంబెర్ ఇంచార్జ్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ బి. రాధిక రాణి



**హన్మకొండ జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయ నూతన మెంబెర్ ఇంచార్జ్ గా, లైబ్రరీ సైన్సు విభాగ అధిపతి డాక్టర్ బి. రాధిక రాణి ని నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రంఉత్తర్వులు జారి చేసారు, డాక్టర్ రాధిక రాణి ప్రస్తుత మెంబెర్ ఇంచార్జ్ ఆచార్య సి. జే. శ్రీలత నుంచి బాధ్యతలు నేడు స్వీకరించారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అబినందించారు.

# కునుముల్ల సాహిత్య, పల్లా మౌనికను అబినందించిన విసి ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం



**హన్మకొండ జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ లైబ్రరీ సైన్సు విభాగ విద్యార్థిని లు ఇద్దరు కునుముల్ల సాహిత్య, పల్లా మౌనిక ఇటీవల యు.జి.సి. నిర్వహించిన నేషనల్ ఎలేజిబిలిటి టెస్ట్ లో విజయం సాదించినట్టు, వారిని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అబినందిన్చినట్టు విభాగ అధిపతి డాక్టర్ రాధిక రాణి ఒక ప్రకటనలో తెలిపారు.



# కెఎంసి వైద్య అధికారులు పేద ప్రజల ప్రాణాలు లెక్కచేయం

**మమ్మల్ని ఎవరు ఏం చేయలేరు అంటున్న కేఎంసి వైద్యులు**

**బిఎస్పి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్ కుమార్**

**వరంగల్ జై భీమ్ న్యూస్:**

వరంగల్ కేఎంసి ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్‌లో ఉండే ఆటో గ్లవింగ్ స్టెర్లైషణ్ మిషన్ నెల రోజుల నుండి పనిచేయడం లేదు కేఎంసిలో ఉండే బిన్స్ ఇన్స్ట్రుమెంట్స్ కేఎంసి నుండి 108లో ఎంజీఎం హాస్పిటల్ కు తీసుకువచ్చి అందులో ఆపరేషన్ థియేటర్లో స్టెర్లైషణ్ చేసి మళ్లీ కెఎంసి హాస్పిటల్‌కు 108లో తీసుకెళ్తున్నారు 108 వాహనం లో శవాల మధ్యల మరియు రోగుల మధ్యలో పెట్టి బీన్స్ ఇన్స్ట్రుమెంట్స్ తీసుకువెళ్తున్నారు వాటితోనే మళ్లీ కెఎంసి ఆపరేషన్ థియేటర్లో గుండె ఆపరేషన్లు కిడ్నీ ఆపరేషన్ పీడియాట్రిక్ ఇలా అన్ని రకాల ఆపరేషన్ చేస్తున్నారు ఇలా తీసుకురావడం వల్ల ఆపరేషన్ చేసుకున్న పేషంట్లకు ఇన్ఫెక్షన్ తో చనిపోతే ఎవరు బాధ్యులు ఇన్ఫెక్షన్ తో ఇంకా ఎక్కువగా రోగాల పాలవుతుంటే పేద ప్రజలకు దీక్కుఎవరు బుధవారం నాడు పత్రిక ద్వారా వచ్చినా కూడా కే ఏం సి వైద్యాధికారులు ఇలాంటివి ఎన్ని వచ్చిన మాకు ఏం కాదు అని వ్యవహరిస్తున్న సిబ్బంది మా పని మేము చేసుకుంటామని ఖరాఖండితో రోగుల ప్రాణాలకు ఏమైతే మాకేంటి అంటూ నడుచుకుంటున్న వైద్యాధికారులు ఇలా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వైద్యాధికారులపై వెంటనే కలెక్టర్ స్పందించి వీళ్లపై విచారణ జరిపి కఠిన శిక్షలు వేయాలని బహుజన్ సమాజ్ పార్టీ నుండి కోరుతున్నాము.



# భద్రకాళీ దేవస్థానం హుండీలు లెక్కింపు

**ఆదాయం రూ. 14,97,412/-**



**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానం హుండీలు విప్పి లెక్కింపు జరుపగా రూ. 14,97,412=00 (అక్షరాల పద్నాలుగు లక్షల తొంభై ఏడు వేల నాలుగు వందల పన్నెండు రూపాయలు మాత్రమే) ఆదాయం సమకూరినది. అట్టి ఆదాయము యూనియన్ బ్యాంక్, కెఎంసి బ్రాంచినందు జమచేయనైనది. విదేశీ కరెన్సీ 14 యూఎస్ఏ డాలర్లు, 10 ఇంగ్లండ్ పౌండ్స్, 5 యుఏఈ దిరమ్స్, 10 యూరోలు లభించారు. హుండీలో వెళ్ళినటువంటి మిశ్రమ బంగారం, వెండి తిరిగి హుండీలో వేయనైనది. ఈ హుండీ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా దేవాదాయ శాఖ పరిశీలకులు డి. అనిల్ కుమార్, దేవాలయ ఈఓ, ఏసి శేషుభారతి, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు, శ్రీలక్ష్మి శ్రీనివాస సేవా ట్రస్ట్ మరియు శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు 130 మంది, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మురికివాడల వాసులకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్



**కోలార్ (కర్ణాటక), జిల్లా జై భీమ్ న్యూస్ :**

గత ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించిన ప్రజాప్రతి నిధులందరూ తమ సొంత నియోజకవర్గంలో ప్రజల ఓట్లను మాత్రమే ఉపయోగించుకుంటున్నారని, వారికి కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారని కర్ణాటక సమన్యాయ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నల్లి కృష్ణప్ప ఆవేదన వ్యక్తం చేశారు. కోలార్ నగర పాలక సంస్థ పరిధిలోని ఖాద్రీపూర్, సవరమ్మ బరంగయ్, నిసార్ నగర్ మురికివాడలను సందర్శించి అక్కడి పరిస్థితులపై మాట్లాడారు. ఇక్కడ ఎక్కువగా పేదలు నివసిస్తున్నారు. కోలార్ లోక్‌సభ నియోజకవర్గం 45 సంవత్సరాల నుండి ఎస్సీలకు రిజర్వ్ చేయబడింది, అయితే ఇక్కడి నుంచి ఎన్నికైన వ్యక్తి కేంద్రంలో మంత్రిగా ఉన్న కోలార్ నగరంలో స్థానికంగా ఉన్నారు. ఎమ్మెల్యే కూడా మంత్రి అయినప్పటికీ నగరంలోని బస్తీవాసులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదు. సెక్షన్ 94 ఛిబీ కింద దరఖాస్తు చేసుకున్నా తమ ఇళ్లకు పట్టాలు ఇవ్వలేదని పలువురు వాపోయారు. కోలారు నగరంలోని మురికివాడల్లో దళిత మైనార్టీలు ఎక్కువగా నివసిస్తున్నారని, వందకు పైగా కుటుంబాలు కొత్త ఇళ్లు నిర్మించుకున్నప్పటికీ వారి ఇళ్లకు పట్టాలు ఇచ్చేందుకు ప్రజాప్రతినిధులు ముందుకు రావడంలేదన్నారు. కోలార్ జిల్లా కలెక్టర్ వెంటనే మురికివాడలా మాలిక సదుపాయాలపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే స్లమ్ బోర్డు కమిషనర్ తనకు హక్కు కల్పించకుంటే కర్ణాటక సామరస్య కమిటీ ఆధ్వర్యంలో తీవ్ర పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా భీమా సంఘాల కూటమి రాష్ట్ర అధ్యక్షుడు కె.మారియప్ప, కర్నాటక సామరస్య కమిటీ కోలార్ జిల్లా నాయకులు జి.యల్లేష్, గంగన్న, మరి, ఉమారాణి, నాగమణి, రత్నమ్మతోపాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మాదిగలు హక్కుల సాధన కోసం మమేకం కావాలి

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

హైదరాబాద్‌లో బుధవారం మాదిగ,మాదిగ ఉపకులాల గ్రూప్-1, 2, 3 అభ్యర్థులు ప్రముఖ దళిత నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగను కలుసుకున్నారు. ఈ సందర్భంగా 50 నుంచి 100 మంది వరకు గ్రూప్-1, 2, 3 అభ్యర్థులు మందకృష్ణ మాదిగ నివాసానికి వెళ్లి ఆయనకు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుత నోటిఫికేషన్లకు వర్గీకరణను తక్షణమే వర్తింపజేయాలని అభ్యర్థులు డిమాండ్ చేశారు. మాదిగలకు న్యాయం చేయాలని నిండు సభలో అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చిన ముఖ్యమంత్రి, ఇప్పుడు తన మాటను తప్పడం తీవ్ర నిరాశ కలిగించిందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు.ఉపకులాల గ్రూప్-1, 2, 3 అభ్యర్థులకు జరిగిన అన్యాయాన్ని తక్షణమే సరిదిద్దాలి. అధికారంలోకి రాగానే మాదిగలకు న్యాయం చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి, చివరకు మాదిగలకు 'కొబ్బరి తీసుకొని చిప్ప మిగిల్చిన' పరిస్థితి నెలకొల్పారు. సీఎం మాట నిలబెట్టుకొని, మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని అభ్యర్థులు స్పష్టం చేశారు. మాదిగ కులాన్ని రాజకీయంగా ఉపయోగించుకొని, చివరకు తమకు ఏమి మిగల్చకపోవడం దారుణమని అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే వర్గీకరణ అమలు చేస్తూ జీవో విడుదల చేయాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టేందుకు మాదిగలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.అత్యవసరమైతే కాంగ్రెస్ నాయకత్వాన్ని, రాహుల్ గాంధీ, సోనియా గాంధీలను కలిసి న్యాయం కోరుతామని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షలకు సైతం వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ డిమాండ్లపై మందకృష్ణ మాదిగ సానుకూలంగా స్పందించి, భవిష్యత్ కార్యాచరణపై మాదిగ సంఘాలను ఏకతాటి మీదకు తీసుకురావాలని సూచించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మాదిగ గ్రూప్-1, 2, 3 అభ్యర్థుల సంఘం బాధ్యులు కలరు.

జై భీమ్ POWER OF PEOPLE


# మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు చోటు దక్కేనా !

**మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాల్సిందే**
**రావాల్సిన హక్కులను అడిగితే కించపరుస్తారా.!**
**నాడు కుటుంబ పాలనే.....నేడు కుటుంబ పాలనేనా.....!**
**వ్యాపారస్తులకె మంత్రి పదవులా ప్రజా సేవకులు పనికిరారా.!?**
**మొత్తం రెడ్లు... మాలలే... బీసీలు,మాదిగలకు మొండి చేయ్యేనా**
**భూకబ్జాలకు పాల్పడుతున్న మంత్రులు తొలగనున్నారా.!**
**రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ఏం జరగబోతుంది**
**డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్(జై భీమ్ డెస్క్)


తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టబోతున్న మంత్రివర్గ విస్తరణలో సామాజిక న్యాయం పూర్తిగా లోపించేట్టుగా ఉందని డాక్టర్ బరిగెల శివ తీవ్ర మనోవేదనకు లోనయ్యారు. ప్రజా పాలన పేరు మీద సామాజిక న్యాయాన్ని పాటించకుండా సామాజిక పాలనపై దాడులు నిర్వహించబడే విధంగా మంత్రివర్గ విస్తరణ జరగబోతున్నట్లు తెలంగాణ సమాజంలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. గతంలో పార్టీలో చేరిన వాళ్లకు ఇచ్చిన హామీల మేరకు వ్యాపారస్తులకే మంత్రి పదవులు రాబోతున్నట్లు తెలంగాణ ప్రజలు అనుమానం వ్యక్తపరిస్తున్నారు. ప్రజా సేవకులుగా పేరుఘడుస్తున్న నాయకులను పక్కనపెట్టి లక్షల కోట్ల ఆస్తిపరులను మంత్రి పదవిలోనికి తీసుకోబోతున్నట్లు ప్రజలు ప్రభుత్వంపై వ్యతిరేకతను కనపరుస్తున్నారు. భూకబ్జాలకు పాల్పడుతున్న మంత్రులు ఒకరిద్దరు మార్చబడే ఆస్కారం ఉందన్నారు. రాష్ట్ర ఇంటెలిజెన్స్ వ్యవస్థ, నిఘా విభాగపు వ్యవస్థలు మంత్రుల ఆగడాలను, మంత్రుల అనుచరుల భూకబ్జాలను,సెటిల్మెంట్లను పూర్తిగా సేకరించి ప్రభుత్వానికి తెలపడంతో ఒకరిద్దరు మంత్రులు మార్చబడుతూ వాళ్ల స్థానాల్లో కొత్త మంత్రులకు అవకాశాలు వచ్చే ఆస్కారం ఉందన్నారు. రారున్న మంత్రివర్గ విస్తరణలో మాదిగల మంత్రి పదవి కేటాయించకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం కష్టాలు పడక తప్పదు అన్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదనేది గుర్తించాలని సూచించారు. నిజాయితీగా పరిపాలనను అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై మంత్రి పదవుల ఒత్తిడి ఎక్కువైందన్నారు. మంత్రి పదవుల కోసం ఇంతలా లాలూచీపడే నాయకులను ఎక్కడా చూడలేదన్నారు. ప్రజల విశ్వాసం కోల్పోయిన నాయకులకు పార్టీలు మారుతూ ఆస్తులను కాపాడుకుంటున్న నాయకులకు పెద్దపీట వేస్తూ మంత్రి పదవిని కేటాయించినట్లయితే బిఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీకి పెద్ద తేడా ఉండదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉనికిని కాపాడుకుంటుందా పోగొట్టుకుంటుందా మంత్రివర్గ విస్తరణలో జరగబోయే మార్పులు తెలుస్తాయన్నారు.

## భారత జిడిపి అంచనాలకు కోత



భారత జిడిపి అంచనాలకు ఎస్అండ్‌పి గ్లోబల్ రేటింగ్స్ కోత పెట్టింది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో భారత వృద్ధి రేటు 6.5 శాతానికే పరిమితం కావొచ్చని అంచనా వేసింది. అమెరికా టారిఫ్ విధానాలు వర్ధమాన దేశాలపై ప్రతికూల ప్రభావం చూపనుందని విశ్లేషించింది. ఈ నేపథ్యంలోనే భారత వినిమయ డిమాండ్‌ను దెబ్బతీయనుందని పేర్కొంది. ”2026 మార్చి 31తో ముగియనున్న ఆర్థిక సంవత్సరంలో భారత జిడిపి 6.5 శాతానికి పరిమితం కావొచ్చు. ఇంతక్రితం ఈ అంచనా 6.7 శాతంగా ఉంది. వచ్చే వర్షాకాలం సీజన్ సాధారణంగా ఉండొచ్చు. అదే విధంగా కమొడిటీ, చమురు ధరలు సానుకూలంగా నమోదు కావొచ్చు.” అని ఎస్అండ్‌పి పేర్కొంది. ”ఆసియా, ఫసిపిక్ రీజియన్‌లోని సెంట్రల్ బ్యాంక్ వడ్డీ రేట్లను తగ్గించొచ్చని అంచనా. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా మరో 75-100 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేట్లను కోత పెట్టొచ్చు. అహార ధరలు తగ్గొచ్చు. వచ్చే 2025-26లో రిటైల్ ద్రవ్యోల్బణం 4 శాతంగా ఉండొచ్చు.” అని ఎస్అండ్‌పి తెలిపింది. ఆర్‌బిఐ ఇటీవల విధాన సమీక్షలో రెపోరేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.50 శాతం నుంచి 6.25 శాతానికి కోత పెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో భారత జిడిపి 6.4 శాతానికి పరిమితం కావొచ్చని ఇటీవల నేషనల్ గణంకాల శాఖ (ఎన్ఎస్ఒ) అంచనా వేసింది. ఇది నాలుగేళ్లలోనే అత్యంత కనిష్ట స్థాయి కావడం ఆందోళనకరం. ఇంతక్రితం 2023-24లో జిడిపి 8.2 శాతం పెరిగింది. 2024-25లో 6.6 శాతం వృద్ధి ఉండొచ్చని ఆర్‌బిఐ ఇటీవల అంచనా వేసింది. వీటితో ఎస్అండ్‌పి అంచనాలు పోల్చితే ప్రస్తుత, వచ్చే ఆర్థిక సంవత్సరంలో గొప్ప ఆశజనక వృద్ధి రేటు కానరాకపోవడం ఆందోళనకరం.

## ద్వితీయార్థంలో అమెరికాలో మాంద్యం..!



ప్రస్తుత ఏడాది ద్వితీయార్థంలో అమెరికాలో ఆర్థిక మాంద్యం ప్రభావాలు పెరగొచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. వాణిజ్య టారీఫ్‌ల ఉద్రిక్తతలు, ద్రవ్య సర్దుబాట్ల పర్యవసానాలతో ఇన్వెస్టర్లు, విధాన నిర్ణేతలు సతమతమవుతున్నారని బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. ఈ నేపథ్యంలో యుఎస్ మార్కెట్‌లో రానున్న రోజుల్లో ఒడిదుడుకులు ఎదురవుతాయని మెజారిటీ ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. మాంద్యాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వ వ్యూహాత్మక ఆర్థిక జోక్యాలు అవసరమని సూచిస్తున్నారు. ఆర్థిక కార్యకలాపాలు మందగించడంతో 2025 మార్చి త్రైమాసికంలో జిడిపి వృద్ధి తగ్గొచ్చని హెచ్చరిస్తున్నారు. మార్చి త్రైమాసికంలో త్రైమాసికంలో యుఎస్ జిడిపి వృద్ధి 1.4 శాతానికి పరిమితమయ్యింది. 2024 చివరి మూడు నెలల్లోని 2.3 శాతం వృద్ధితో పోల్చితే చాలా మందగించింది. వాణిజ్య లోటు పెరగడం, వినియోగదారుల వ్యయం మందగించడం, శీతాకాల కార్యకలాపాలు ఆర్థిక వ్యవస్థకు ప్రతికూలంగా మారాయని నిపుణులు పేర్కొంటున్నారు. దిగుమతులు పెరగడం, ఎగుమతులు స్తంభించడంతో వాణిజ్య లోటు రికార్డు స్థాయికి చేరుకుంది. ఒక్క జనవరి 2025లోనే వస్తు, సేవల వాణిజ్య లోటు 131.4 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. మందగమనం భయాలతో అమెరికా పౌరులు విచక్షణ, అచీతూచి కొనుగోళ్లు చేస్తున్నారు. చాలా కుటుంబాలు అత్యవసరం కాని కొనుగోళ్ల కంటే అవసరాలకు ప్రాధాన్యత ఇస్తున్న విషయాన్ని నిపుణులు గుర్తు చేస్తున్నారు.

## ఇంధన స్టోరేజీ ఉత్పత్తుల్లోకి ప్యూర్




ప్రముఖ ద్విచక్ర విద్యుత్ వాహనాల తయారీ సంస్థ ప్యూర్ కొత్తగా ఇంధన స్టోరేజీ ఉత్పత్తుల్లోకి ప్రవేశించింది. ఇప్పటి వరకు ఇవి రంగంలో ఉన్న ఈ కంపెనీ మంగళవారం హైదరాబాద్‌లో ప్యూర్‌పవర్ ఎనర్జీ స్టోరేజీ ఉత్పత్తులను విడుదల చేసింది. వీటిని నీతి అయోగ్ సభ్యుడు, డిఆర్‌డిఒ మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ వికె సారస్వత్ లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్యూర్ ఫౌండర్, ఎండి నిషాంత్ డొంగరి మీడియాతో మాట్లాడుతూ.. తాము కొత్తగా ప్యూర్‌పవర్ హెూమ్, ప్యూర్ పవర్ కమర్షియల్ ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చామని.. త్వరలోనే ప్యూర్‌పవర్ గ్రిడ్ ఉత్పత్తులను విడుదల చేయనున్నామని చెప్పారు. వీటితో విద్యుత్తును నిల్వ చేసుకుని అవసరానికి తగ్గట్టుగా వాడుకునేందుకు వీలుందన్నారు. ఇవి సాధారణ యుపిఎస్‌లలో మాదిరిగా వీటిల్లో లెడ్ ఆక్సైడ్ బ్యాటరీలు కాకుండా.. అత్యాధునిక లిథియం-అయాన్ బ్యాటరీలను ఉపయోగించామన్నారు. సౌర విద్యుత్తు లాంటి సంప్రదాయేతర ఇంధన వనరులతో ఉత్పత్తి అయ్యే విద్యుత్తును కూడా ఎటువంటి అదనపు పరికరాల అవసరం లేకుండా నిల్వ చేసుకోవచ్చన్నారు. ఇంటిపై ఏర్పాటు చేసుకున్న సోలార్ ప్యానెల్స్‌తో వచ్చే విద్యుత్‌ను ఇంటికి వాడుకోవడంతో పాటుగా.. మిగిలిన విద్యుత్‌ను ప్రభుత్వ గ్రిడ్‌కు విక్రయించుకోవచ్చన్నారు. ప్యూర్‌పవర్ హెూమ్ ధర రూ.74,999గా ప్రారంభమవుతుందన్నారు. ఇవి 3కెవిఎ, 5కెవిఎ, 15కెవిఎ సామర్థ్యాల్లో లభిస్తాయన్నారు. వచ్చే 18 నెలల్లో 300 మంది డీలర్ల ద్వారా ఈ ఉత్పత్తులను మార్కెట్ చేయనున్నామన్నారు. గ్రిడ్ స్థాయిలో విద్యుత్తును నిల్వ చేసే 'ప్యూర్ పవర్: గ్రిడ్'ను వచ్చే ఏడాది అందుబాటులోకి తేనున్నామన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**





వరంగల్ జిల్లా (నల్లబెల్లి) జై భీమ్ న్యూస్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. పరిశీలించారు. బుధవారం నల్లబెల్లి మండలంలోని రామతీర్థం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఏర్పాటు చేసిన భూమి పూజలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని కోరారు. మార్చి 31లోపు బేస్మెంట్ లెవెల్ పూర్తి చేసుకున్నట్లయితే లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు లబ్ధిదారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి నేరుగా తీసుకురావాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా క్యాప్చర్ చేసి జియో ట్యాగింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి పకడ్బందీగా నిర్వహించాలన్నారు. వేసవికాలం రావడంతో గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైతే వ్యవసాయ బావులను అద్దెకు తీసుకొని మంచినీటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. అనంతరం కలెక్టర్ మండలంలోని నరకపేటలోని నరక్క పేటలోని మిషన్ భగీరథ పంప్ హౌస్ ను సందర్శించి అక్కడున్న నీటి సమస్యలు పరిష్కరించుటకు సంబంధిత అధికారులను ఆదేశించడమైనది. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఇందిరమ్మ హౌసెస్ పిడి గణపతి, తహసీల్దార్ ఉప్పు కృష్ణ, ఎంపీడీఓ నరసింహమూర్తి, మిషన్ భగీరథ ఏఈ, ఏపీఓ వెంకటనారాయణ, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



## యువతిని లోబరుచుకుని జంప్ అయిన అఘోరీ

**లబోదిబోమంటున్న యువతి కుటుంబ సభ్యులు**
**డబ్బులు ఆశ చూపడంతో అఘోరీకి ఆశ్రయ మిచ్చిన మంగళగిరికి చెందిన ఓ కుటుంబం**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్





గత కొంతకాలంగా లేడీ అఘోరీగా చలామణి అవుతున్న అలియాస్ అల్లూరి శ్రీనివాస్ అనే వ్యక్తి...తన కూతుర్ని మాయమాటలు చెప్పి తీసుకెళ్లి పోయాడు అని గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణానికి చెందిన తురిమెల్ల కోటయ్య నిన్న మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ తన కూతురు ఇంజనీరింగ్ విద్య అభ్యసిస్తుందని. నాలుగు నెలల క్రితం లేడీ అఘోరి మంగళగిరి నేషనల్ హైవే మీద ఒంటి మీద బట్టలు లేకుండా హల్చల్ చేస్తుంటే...పోలీస్ వారు ఎవరైనా మహిళలు ఉంటే కొంచెం లేడి అఘోరికి బట్టలు కప్పండి అని చెప్పిన తర్వాత తమ కూతురు ధైర్యంతో వెళ్లి బట్టలు కప్పిందని, అప్పటినుంచి నా కూతురు ఫోన్ నెంబర్ తీసుకొని మాట్లాడటం జరుగుతుందని. కొంతకాలం గడిచిన తర్వాత మా ఇంటికి కూడా వచ్చి నా కూతుర్ని మాయ మాటలతో మోసం చేసి ఆకుపసరుతో లేపనాలు పూసి, వశీకరణ చేసుకొని అఘోరీల ఆశ్రమానికి యువరాణి ని చేస్తారని చెప్పి తన కూతుర్ని పూర్తిగా తనవైపు తిప్పుకున్నాడని వాపొయ్యాడు.

## మంత్రి చేతులమీదుగా అవార్డులు అందుకున్న ఆదనవు కలెక్టర్, డిఆర్డిఓ

**రుణాల రికవరిలో వరంగల్ జిల్లా కు మొదటి స్థానం**
**గ్రామీణ స్థాయిలో సేర్ఫ్ పట్టణ, స్థాయిలో మెప్మాకు దక్కిన అవార్డులు**



వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్

2023-24 ఆర్థిక సం.కి సంబంధించి స్త్రీ నిధి ద్వారా రుణాలు ఇప్పించడం మరియు రికవరీ చేయించడంలో వరంగల్ జిల్లా గ్రామీణ స్థాయిలో సేర్ఫ్, పట్టణ స్థాయిలో మెప్మా విభాగాలు రాష్ట్రంలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచినందుకు హైదరాబాద్ లోని ఇంజనీరింగ్ స్టాప్ కాలేజ్ ఆఫ్ ఇండియా గచ్చిబౌలి ఆడిటోరియంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమం లో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ (సీతక్క) చేతుల మీదుగా మెప్మా విభాగం నుండి ఇన్చార్జి పిడి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సెర్ఫ్ విభాగం నుండి డి ఆర్ డి ఓ కౌసల్యదేవి అవార్డులను స్వీకరించారు. అవార్డు రావడానికి క్షేత్ర స్థాయి సిబ్బంది నుండి జిల్లా స్థాయి సిబ్బంది వారు చేసిన కృషికి తో పాటు మంత్రివర్యులు ఎమ్మెల్యేల కృషికి వారి ప్రోత్సాహానికిగాను నేడు ఉత్తమ పురస్కారం అవార్డు దక్కడం సంతోషంగా ఉందని ఇన్చార్జి పిడి అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సెర్ఫ్ విభాగం నుండి డిఆర్డిఓ కౌసల్యదేవిలు హర్షం వ్యక్తం చేశారు.

# తప్పు చేస్తే శిక్ష తప్పదు

**ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

బెట్టింగ్ వ్యవహారాలపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బెట్టింగ్ యాప్స్, ఆన్‌లైన్ యాప్స్‌పై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించామన్నారు. దీనిపై స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌ను వేయాలని నిర్ణయించినట్టు అసెంబ్లీలో వెల్లడించారు. అలాగే రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే ప్రసక్తే లేదన్నారు ముఖ్యమంత్రి. అభివృద్ధి కోసం కలిసి వస్తే అన్ని పార్టీల సలహాలు, సూచనలు తప్పకుండా పాటిస్తామన్నారు. ఎవరైనా ప్రత్యక్షంగా, పరోక్షంగా బెట్టింగ్ యాప్స్ ను ప్రోత్సహించినా, నిర్వహణలో భాగస్వాములైనా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కేవలం ప్రచారం కల్పించేవారిని విచారించడం ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదన్న సీఎం, పక్క రాష్ట్రాలు, పక్క దేశాల్లో కూడా విచారణ చేయాల్సి ఉంటుందన్నారు. అందుకే అవసరమైన చర్యలు తీసుకునేందుకు స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ ను నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అవసరమైతే చట్ట సవరణ చేసి శిక్షను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వ్యసనాలకు తెలంగాణలో తావులేదు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయని కొందరు మాట్లాడుతున్నారు. ఏ చిన్న సంఘటన జరిగినా రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి వెల్లడించారు. నడిబజారులో న్యాయవాద దంపతులను నరికి చంపితే ఆనాటి ప్రభుత్వం స్పందించలేదు. ఆనాటి వెటర్నరీ డాక్టర్ అత్యాచార ఘటన విషయంలో ఏం జరిగిందో అందరికీ తెలుసన్నారు సీఎం రేవంత్. మహిళలపై జరిగిన అత్యాచారాల్లో 2020 లో దేశంలోనే రాష్ట్రం నాలుగో స్థానంలో ఉందన్నారు. బాధితులపై సానుభూతితో ఉండి, నేరగాళ్లపై కఠినంగా వ్యవహరించాలని సీఎం సూచించారు. కానీ ఇలాంటి ఆరోపణలు చేసి ప్రభుత్వంపై దురుద్దేశాన్ని ఆపాదిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా శాంతిభద్రతలు క్షీణించాయని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు చేస్తున్న పరిస్థితి ఉంది. రాష్ట్రాన్ని దివాళా తీయించి తెలంగాణ ప్రతిష్టను మసకబార్చేలా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు సీఎం. ఈ కుట్రలను తెలంగాణ సమాజం సహించదన్న సీఎం, అధికారం లేకపోతే క్షణం కూడా ఉండలేమన్న తరహాలో వారు వ్యవహరిస్తున్నారన్నారు. ఇది తెలంగాణ సమాజానికి ఏ రకంగా మేలు చేస్తుందని సీఎం ప్రశ్నించారు. 15 నెలలుగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పాలన సాగిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా జానారెడ్డి లాంటి వారిని ఆదర్శంగా తీసుకోండి.. సూచనలు ఇవ్వండి. మీరు హడావిడి చేసినంత మాత్రాన ఎన్నికలు రావని, మళ్లీ రాష్ట్రంలో ఎన్నికలు వచ్చేది 2028లోనే అని సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. బీఆర్ఎస్‌లో అంతర్గత పోటీ రాష్ట్ర ప్రభుత్వానికి తలనొప్పిగా మారుతోందన్నారు. ముఖ్యమంత్రిగా నా దగ్గరకు తీసుకొచ్చిన సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తానన్నారు. గజ్వేల్ శాసనసభ్యుడు వచ్చినా.. ఆ నియోజకవర్గ సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు. మొన్న పద్మారావు గారు తన నియోజకవర్గంలో సమస్యలపై కలిశారు%ô% వెంటనే ఆదేశాలు ఇచ్చామని గుర్తు చేశారు. మేం మంచిని మంచి అంటాం.. చెడును చెడు అంటాం.. మాకు చెడు ఆలోచనలు లేవని వెల్లడించారు. మమ్మల్ని బదనాం చేస్తే మీరు మంచి వారు కాలేరు.. మేం వివక్ష చూపం.. వివక్ష మా విధానం కాదని ముఖ్యమంత్రి అన్నారు. అడ్డగోలుగా మేం బడ్జెట్ ను ప్రవేశపెట్టలేదన్న ముఖ్యమంత్రి, చేసేదే చెప్తాం.. చెప్పిందే చేస్తాం అనే విధానంతో బడ్జెట్ ప్రవేశపెట్టామన్నారు. 95 శాతం మేం ప్రవేశ పెట్టిన బడ్జెట్ నిజం కాబోతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం భూసేకరణ చేస్తుంటే అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, 25 ఏండ్ల క్రితం బిల్లీరావుకు గచ్చిబౌలిలో భూమిని కేటాయించారన్నారు. ఆ భూమితో సెంట్రల్ యూనివర్సిటీకి ఎలాంటి సంబంధం లేదని, ఇప్పటి వరకు బిల్లీరావు నుంచి భూమిని వెనక్కు తీసుకోలేదన్నారు సీఎం రేవంత్. ఓపెన్ ఆక్షన్ ద్వారా పెట్టుబడుల కోసం అంతర్జాతీయ సంస్థలకు ఇవ్వాలని ముందుకు వస్తే.. అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులకు తీసుకొచ్చేందుకు అక్కడ విస్తరణ చేయాలనుకుంటున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు నిర్మించాలా వద్దా? అని హరీష్ రావును సూటిగా అడిగారు సీఎం. రేడియల్ రోడ్లు వేయాలా వద్దా? అభివృద్ధి కోసం భూములు సేకరించాలా వద్దా? ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలా వద్దా? అంటూ సూటిగా ప్రశ్నలు సంధించారు. కొండపోచమ్మ సాగర్ నుంచి ఫామ్ హౌస్‌లకు డైరెక్టు కాలువలు తీసుకెళ్లింది ఎవరు? అని సీఎం ప్రశ్నించారు. ప్రతీది అడ్డుకోవాలనే కుట్ర ఏ రకంగా మంచిదన్నారు. మేం తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని, మొత్తం తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు. కుట్రలు, కుతంత్రాలకు, అసెంబ్లీలో మైకును వాడుకుంటామంటే ఒప్పుకోమని సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. అభివృద్ధి, భూసేకరణ విషయంలో మీరు అడ్డుపడకండి.. పరిహారం ఏం ఇవ్వాలో సూచనలు చేయండి అంటూ విపక్షాలను సీఎం కోరారు. ఇది ప్రభుత్వ ఖజానా నుంచి ఇచ్చేదే తప్ప.. ఎవరి ఇంట్లో నుంచి ఇచ్చేది కాదన్నారు. మల్లన్న సాగర్ లో, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో కేసులు వేయించింది వాళ్లే, పార్టీలో చేర్చుకున్నది వాళ్లే అంటూ సీఎం ఎద్దేవా చేశారు. ఆనాడు పార్టీ మారిన వాళ్లు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసినా.. ఉప ఎన్నికలు రాలేదన్నారు. గతంలోనే రాని ఉప ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయి? గతంలో ఆచరించిన సంప్రదాయాలనే ఇప్పుడు మనం ఆచరిస్తున్నాం. సభ్యులెవరూ ఆందోళన చెందొద్దు.. ఏ ఉప ఎన్నికలు రావు.. మా దృష్టి ఉప ఎన్నికలపై లేదు. మా దృష్టి రాష్ట్ర అభివృద్ధిపైనే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వానికి సహేతుకమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని ప్రతిపక్షాలను కోరారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

## కె.ఆర్.పుర తాలూకా తహశీల్దార్‌పై నిరసన

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**







కర్ణాటక రాష్ట్రంలోని మహాదేవపుర నియోజకవర్గ కె.ఆర్.పుర తూర్పు తాలూకా తహశీల్దార్ జిల్లా మేజిస్ట్రేట్ మరియు సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ ఆదేశాలను పాటించకుండా నియంతృత్వ వైఖరిని అవలంబిస్తున్నారని ఆరోపిస్తూ ప్రజా విమోచన చాలువలి ( పీవీసి) కార్యకర్తలు కె.ఆర్.పుర తాలూకా కార్యాలయం ముందు నిరసన తెలిపారు. బెంగళూరు తూర్పు తాలూకాలో, శక్తివంతమైన వ్యక్తులు కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమించి, ప్రైవేట్ స్థావరాలను నిర్మించి అమ్మేస్తున్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ మరియు డిప్యూటీ డివిజనల్ అధికారులకు ఒక అభ్యర్థన చేయబడింది. ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్కు ఫోన్ కాల్స్, లేఖల ద్వారా నివేదించారు. "కానీ వారు తమ సూచనలను ధిక్కరించి, ప్రభుత్వ భూములను లాక్కోవడానికి బిల్డర్లతో కుమ్మక్కవుతున్నారు" అని ప్రజా విమోచన చావలి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు అనేకల్ కృష్ణప్ప ఆరోపించారు. "గ్రీన్ బెల్ట్ పరిధిలోకి వచ్చే భూముల్లో అనధికార నివాసాలు నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి." దొడ్డబనహళ్లి, అదూర్, బైయప్పనహళ్లి, సాదరమంగల సహా వివిధ గ్రామాల్లో నకిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వ భూములను కబ్జా చేసిన కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. లేకుంటే రాబోయే రోజుల్లో తీవ్ర పోరాటం తప్పదని ఆయన అన్నారు. విజ్ఞప్తిని స్వీకరించిన తర్వాత తహశీల్దార్ రాజీవ్ మాట్లాడుతూ, శనివారం నుండి దశలవారీగా ఆక్రమణకు గురైన భూములను పోలీసు భద్రతతో ఎటువంటి ఇబ్బంది కలగకుండా స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.మాదేష్, హూడి నాగరాజ్, అదూర్ గణేష్, గుంజూర్ విజయ్, దొడ్డబనహళ్లి వెంకటేష్, రజియా బేగం, మంజునాథ్, గులాబ్ జాన్, అనేకల్ రవి, మునిరాజు, యలహంక శ్రీరామ్, మరియు హరినగర్ బసవరాజ్ హాజరయ్యారు.

## గుజరాత్‌పై పంజాబ్ విజయం

ఐపిఎల్ సీజన్18 లో పంజాబ్ కింగ్స్ శుభారంభం చేసింది. మంగళవారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యా చ్‌లో పంజాబ్ 11 పరుగుల తేడాతో విజ యం సాధించింది.తొలుత బ్యాటింగ్ చేసి న పంజాబ్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 243 పరుగులు చేసింది. తర్వాత బ్యా టింగ్‌కు దిగిన గుజరాత్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 232 పరుగులు మాత్రమే చేసి పరాజయం పాలైంది. ఓపెనర్లు సాయి సుదర్శన్ (74), శుభ్‌మన్ గిల్ (33) శుభారంభం అందించారు. జోస్ బ ట్లర్ (54), రూథర్‌ఫోర్ట్ (46) రాణించినా ఫలితం లేకుండా పోయింది. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్‌కు ఓపెనర్ ప్రియాన్ష్‌ఆర్యా అండ గా నిలిచాడు. గుజరాత్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న ఆర్యా 23 బంతుల్లోనే ఏడు ఫోర్లు, రెండు సిక్సర్లతో 47 పరుగులు చేశాడు. అతనికి కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌అండగా నిలిచాడు. ఇక కెప్టెన్ అయ్యర్ తొలి మ్యాచ్‌లోనే అదరగొట్టాడు. అద్భుత బ్యాటింగ్‌తో గుజరాత్ బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. అయ్యర్‌ను కట్టడి చేసేందుకు టైటాన్స్ బౌలర్లు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన అయ్యర్ వరుస ఫోర్లు, సిక్సర్లతో పరుగుల వరద పారించాడు. చిరస్మరణీయ బ్యాటింగ్‌తో అలరించిన అయ్యర్ 42 బంతుల్లోనే 9 భారీ సిక్సర్లు, ఐదు ఫోర్లతో 97 పరుగు లు చేసి అజేయంగా నిలిచాడు. ఈ క్రమం లో సెంచరీకి మూడు పరుగుల దూరంలో నిలిచి పోయాడు. మరోవైపు శశాంక్ సింగ్ కూడా తన మార్క్ విధ్వంసక బ్యాటింగ్‌తో అలరించాడు. చెలరేగి ఆడిన శశాంక్ 16 బంతుల్లోనే 6 ఫోర్లు, రెండు సిక్స్‌లతో అజేయంగా 44 పరుగులు చేశాడు.

## నిజాయితీ "కష్టం" మోసం "సులభం"

మొదటి పేజీ తరువాయి

అన్నీ కలిసి ఎన్నో ఆశయాల కోసం నాయకులను, ప్రభుత్వాలను ఏర్పరచుకుంటే రాజకీయంగా బలపడ్డ నాయకులు అదే వర్గాలను తొక్కేయడమే కాకుండా జీవితంలో కోలుకోకుండా చేస్తున్నారన్నారు. ప్రభుత్వంలో ఒక్కరు ఇద్దరు ప్రధాన నాయకులు విశ్వాసంతో పని చేసినంత మాత్రాన యావత్ రాష్ట్ర ప్రజలకు ఎలా మేలు జరుగుతుందో నిజాయితీగా వివరించాలన్నారు. చేసే మోసంలో నిజాయితీ దిగజారుతూ.... బ్రతికే జీవితంలో నిజాయితీ లేనప్పుడు ఆత్మగౌరవం ఎలా నిలబడుతుందన్నారు. ప్రజలను ఎక్కువగా మోసగిస్తున్నది రాజకీయ నాయకులేనన్న సంగతిని అందరం పసిగట్టాలన్నారు. దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో చూసిన ధనవంతులు ధనవంతులుగా మారిపోతూ పేదవాళ్లు కటిక దరిద్రపు జీవితాలకు దగ్గరవుతున్నారన్నారు. నిజాయితీగా బ్రతకడం చాలా కష్టమైన నేటి దినాల్లో మోసగిస్తూ బ్రతకడం చాలా సులభం అయిపోయిందన్నారు. ప్రజాసేవ పేరును బూచిగా చూపిస్తూ వేలకోట్ల ఆస్తులు సంపాదించుకుంటున్న నాయకులను అధికారులను ప్రభుత్వ వ్యవస్థలను చూసి తట్టుకోలేక ప్రజాస్వామ్యం అంధకారంలో పడిపోతుందన్నారు. అందరికన్నా ఆత్మగౌరవంతో బ్రతికేది ఇటు పేద ప్రజలు అటు అట్టడుగువర్గాలేనన్న సంగతిని ప్రతి ఒక్కరం గౌరవించాలన్నారు. ఏ అధికారమైనా సేవ కోసం వినియోగించాలి గాని పరుపతి కోసం, పరువు కోసం, పైస సంపాదన కోసం ఉపయోగిస్తుండడం అవకాశవాదంగా తయారయ్యిందన్నారు. బుక్కెడు బువ్వ కోసం ప్రాణాలర్పించే రోజులకు పేద ప్రజలు చేరువవుతుండడం ప్రభుత్వాల అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. భారతదేశ ఆత్మగౌరవంతో బతకడం అంటే 200 లక్షల కోట్ల అప్పులు చేయడమా అంటూ దీటుగా ప్రశ్నించారు. 77 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో అట్టడుగు వర్గాలు 40 సంవత్సరాలుగా రేషన్ సరుకులతో జీవిస్తుండడం అభివృద్ధి అంటూ ప్రశ్నించారు. వాటిలో కూడా మోసాలకు పాల్పడుతున్న అధికారులు నిజాయితీపరులుగా చలామణి అవుతున్నారన్నారు. ప్రశ్నించడం మానేస్తే బానిసలుగా పరిగణిస్తున్న నేటి దినాల్లో ప్రశ్నిస్తే పగబడుతూ వెంటాడి వెంటాడి వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఎంతమంది పోలీస్ అధికారులు నిజాయితీగా కేసులు నిర్వహిస్తున్నారో.... నిజాయితీగా ప్రజారక్షణకు..... ప్రజాస్వామ్య రక్షణకు.... భారత రాజ్యాంగ రక్షణకు కట్టుబడి పని చేస్తున్నారో గుండెల మీదచేయి వేసుకొని చెప్పాలన్నారు. భారత రాజ్యాంగంలో ఉన్న చట్టాలన్నీ రాజకీయ నాయకులకు అతీతంగా మార్చుకుంటున్న తరుణంలో నిజాయితీగా నిలబడే వ్యవస్థలు కనుమరుగైపోతున్నాయన్నారు. ఏ ప్రభుత్వ శాఖలోనైనా ఒక్క ఉన్నతాధికారి నిజాయితీని ప్రదర్శిస్తున్న సందర్భంలో మోసగాళ్లంతా ప్రాంతాలను విడిచి వణికిపోతూ దూర ప్రాంతాల్లో తల దాచుకోవాల్సిన పరిస్థితులు కలవన్నారు.అలాంటిది అన్ని వ్యవస్థలలో పని చేసే అధికారులు నిజాయితీని ప్రదర్శిస్తే ప్రజాస్వామ్యానికి మేలు జరుగడమే కాకుండా పెదవర్గాలకు పెద్దయేత్తున మేలుజరుగుతుందన్నారు.నిజాయితీని ప్రదర్శిద్దాం సమాజానికి మెలుచెద్దాం అంటూ పిలుపునిచ్చారు.

## ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, రమ్మీ గేమ్స్ మీద స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (సీట్)ను ఏర్పాటు చేస్తాం : సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్ :**

ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, రమ్మీ గేమ్స్ మీద స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (సీట్)ను ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రకటించారు. ఆన్ లైన్ యాప్స్, ఆన్ లైన్ రమ్మీ, ఆన్ లైన్ బెట్టింగ్స్, డిజిటల్ బెట్టింగ్ గేమ్స్ పై కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. కేవలం ప్రచారం కల్పించేవారిని విచారించడం ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదు. పక్క రాష్ట్రాలు, పక్క దేశాల్లో కూడా విచారణ చేయాల్సి ఉంటుంది. అందుకే అవసరమైన చర్యలు తీసుకునేందుకు స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ ను నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎవరైనా ప్రత్యక్షంగా, పరోక్షంగా బెట్టింగ్ యాప్స్ ను ప్రోత్సహించినా, నిర్వహణలో భాగస్వాములైనా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది. అవసరమైతే చట్ట సవరణ చేసి శిక్షను పెంచాల్సిన అవసరం ఉంది. వ్యసనాలకు తెలంగాణలో తావులేదు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయని కొందరు మాట్లాడుతున్నారు. ఏ చిన్నసంఘటన జరిగినా రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. నడిబజారులో న్యాయవాద దంపతులను నరికి చంపితే ఆనాటి ప్రభుత్వం స్పందించలేదు. ఆనాటి వెటర్నరీ డాక్టర్ అత్యాచార ఘటన విషయంలో ఏం జరిగిందో అందరికీ తెలుసు. మహిళలపై జరిగిన అత్యాచారాల్లో 2020 లో దేశంలోనే రాష్ట్రం నాలుగో స్థానంలో ఉంది. బాధితులపై సానుభూతితో ఉండి%ô%నేరగాళ్లపై కఠినంగా వ్యవహరించాలి. కానీ ఇలాంటి ఆరోపణలు చేసి ప్రభుత్వంపై దురుదేశాన్ని ఆపాదిస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా శాంతిభద్రతలు క్షీణించాయని దురుద్దేశంతో మాట్లాడుతున్నారు.

తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు చేస్తున్న పరిస్థితి ఉంది.

రాష్ట్రాన్ని దివాళా తీయించి తెలంగాణ ప్రతిష్టను మసకబార్చేలా కుట్రలు చేస్తున్నారు. ఈ కుట్రలను తెలంగాణ సమాజం సహించదు. అధికారం లేకపోతే క్షణం కూడా ఉండలేమన్న తరహాలో వారు వ్యవహరిస్తున్నారు. ఇది తెలంగాణ సమాజానికి ఏ రకంగా మేలు చేస్తుంది?. 15 నెలలుగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పాలన సాగిస్తున్నాం. అప్పుడే మీకు అంత అసహనం ఎందుకు?. కడుపునిండా విషం పెట్టుకుని ఎందుకు మాట్లాడుతున్నారు?

ప్రతిపక్ష నాయకుడిగా జానారెడ్డి లాంటి వారిని ఆదర్శంగా తీసుకోండి.. సూచనలు ఇవ్వండి.

మీరు హడావిడి చేసినంత మాత్రాన ఎన్నికలు రావు.. ఎన్నికలు వచ్చేది 2028. బీఆర్ఏస్ లో వాళ్ల మధ్య పోటీ రాష్ట్ర ప్రభుత్వానికి తల నొప్పిగా మారుతోంది. ముఖ్యమంత్రిగా నా దగ్గరకు తీసుకొచ్చిన సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తా.

గజ్వేల్ శాసనసభ్యుడు వచ్చినా.. ఆ నియోజకవర్గ సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తాం.

మొన్న పద్మారావు తన నియోజకవర్గంలో సమస్యలపై కలిశారు%ô% వెంటనే ఆదేశాలు ఇచ్చాం. మేం మంచిని మంచి అంటాం.. చెడును చెడు అంటాం.. మాకు చెడు ఆలోచనలు లేవు.

మమ్మల్ని బదనాం చేస్తే మీరు మంచి వారు కాలేరు. మేం వివక్ష చూపం.. వివక్ష మా విధానం కాదు. డాంబికాలతో మేం బడ్జెట్ ను ప్రవేశపెట్టలేదు. చేసేదే చెప్తాం.. చెప్పిందే చేస్తాం అనే విధానంతో బడ్జెట్ ప్రవేశపెట్టాం.

95 శాతం మేం ప్రవేశ పెట్టిన బడ్జెట్ నిజం కాబోతుంది. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం భూసేకరణ చేస్తుంటే వాళ్లు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు.

25 ఏండ్ల క్రితం బిల్లీరావుకు గచ్చిబౌలిలో భూమిని కేటాయించారు. ఆ భూమితో సెంట్రల్ యూనివర్సిటీకి ఎలాంటి సంబంధం లేదు. ఇప్పటి వరకు బిల్లీరావు నుంచి భూమిని వెనక్కు తీసుకోలేదు. ఆ భూమిలో గుంట నక్కలు ఉన్నాయి. ఆ గుంట నక్కలకి గుణపాఠం చెప్తాం. ఓపెన్ ఆక్షన్ ద్వారా పెట్టుబడుల కోసం అంతర్జాతీయ సంస్థలకు ఇవ్వాలని ముందుకు వస్తే.. అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులకు తీసుకొచ్చేందుకు అక్కడ విస్తరణ చేయాలనుకుంటున్నాం. హరీష్ రావును సూటిగా అడుగుతున్నా...రీజనల్ రింగ్ రోడ్డు నిర్మించాలా వద్దా?. రేడియల్ రోడ్లు వేయాలా వద్దా? అభివృద్ధి కోసం భూములు సేకరించాలా వద్దా?. ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలా వద్దా?. కొండపోచమ్మ సాగర్ నుంచి ఫామ్ హౌస్ లకు డైరెక్టు కాలువలు తీసుకెళ్లింది ఎవరు?. ప్రతీది అడ్డుకోవాలనే కుట్ర ఏ రకంగా మంచిది?. మేం తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తున్నాం.. మొత్తం తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాం. మీ కుట్రలు, కుతంత్రాలకు, అసెంబ్లీలో మైకును వాడుకుంటామంటే ఒప్పుకోం.

అభివృద్ధి, భూసేకరణ విషయంలో మీరు అడ్డుపడకండి. పరిహారం ఏం ఇవ్వాలో సూచనలు చేయండి. ఇది ప్రభుత్వ ఖజానా నుంచి ఇచ్చేదే తప్ప.. ఎవరి ఇంట్లో నుంచి ఇచ్చేది కాదు. మల్లన్న సాగర్ లో, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో %ô%కేసులు వేయించింది వాళ్లే, పార్టీలో చేర్చుకున్నది వాళ్లే. ఆనాడు పార్టీ మారిన వాళ్లు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసినా.. ఉప ఎన్నికలు రాలేదు.

గతంలోనే రాని ఉప ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయి?. గతంలో ఆచరించిన సంప్రదాయాలనే ఇప్పుడు మనం ఆచరిస్తున్నాం. సభ్యులెవరూ ఆందోళన చెందొద్దు.. ఏ ఉప ఎన్నికలు రావు. మా దృష్టి ఉప ఎన్నికలపై లేదు., మా దృష్టి రాష్ట్ర అభివృద్ధిపైనే.

ప్రతిపక్షానికి మేం సూచన చేస్తున్నాం. మీ పై మాకు ద్వేషం లేదు.. ప్రజలు మిమ్మల్ని ఎప్పుడో శిక్షించారు. ఇక మీపై మాకు కోపం ఎందుకుని ఉంటుంది?. ప్రభుత్వానికి సహేతుకమైన సలహాలు, సూచనలు ఇవ్వండి.



# టీజర్ నెక్స్ లెవెల్లో ఉంటుంది



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సాన దర్శకత్వంలో సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో స్పోర్ట్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. చరణ్ కెరీర్‌లో 16వ సినిమాగా రూపొందుతున్న ఈ మూవీని దర్శకుడు బుచ్చిబాబు సమ్‌థింగ్ స్పెషల్‌గా తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమాకు సంబంధించిన హైదరాబాద్ షెడ్యూల్ తాజాగా పూర్తయింది. ఈ షెడ్యూల్‌లో కన్నడ స్టార్ హీరో శివ రాజ్ కుమార్ కూడా పాల్గొన్నారు. ఇప్పటికే హైదరాబాద్‌లో రెండు షెడ్యూల్స్ ను పూర్తి చేసుకున్న ఆర్సీ16 మూవీ తదుపరి షెడ్యూల్ కోసం ఢిల్లీ వెళ్లనున్నట్టు తెలిసింది. ఢిల్లీలో జామా మసీదుతో పాటూ మరికొన్ని ప్రదేశాల్లో సినిమాలోని కీలక సీన్స్ ను తెరకెక్కించనున్నారట. జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన టైటిల్ ను గురువారం రామ్ చరణ్ పుట్టిన రోజు సందర్భం గా ప్రకటించడానికి దర్శకనిర్మాతలు ప్లాన్ చేస్తున్నా రు. ఇదివరకే టీజర్ కట్ కూడా అయిందని, టీజర్ నెక్స్ లెవెల్ లో ఉందని అంటున్నారు. సినిమాలో చ రణ్ ఎలా కనిపిస్తాడా? అతని లుక్ ఎలా ఉం టుందా అని చూడ్డానికి మెగా ఫ్యాన్స్‌తో పాటూ అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఇక ఈ సినిమాకు ముందు నుంచి పెద్ది అనే టైటిల్ ను పరిశీలిస్తున్నార ని వార్తలు వచ్చాయి. ఈ సినిమాకు ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాను వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లు సమర్పిస్తున్నాయి.

# హుసైనికి పవన్ నివాళి



ప్రముఖ సినీ నటుడు, కరాటే మాస్టర్ షిహాన్ హుసైని(60) మంగళవారం తుదిశ్వాస విడిచారు. ఏపి ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు ఆయన మార్షల్ ఆర్ట్స్‌లో ఆయన శిక్షణ ఇచ్చారు. అయితే తన గురువు మృతికి పవన్‌కళ్యాణ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వద్ద శిక్షణ తీసుకున్న రోజులను పవన్ గుర్తు చేసుకున్నారు. మార్షల్ ఆర్ట్స్, ఆర్చరీ శిక్షకులు షిహాన్ హుసైని తుది శ్వాస విడిచారని తెలిసి తీవ్ర ఆవేదనకు గురయ్యానని పవన్ అన్నారు. ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారని నాలుగు రోజుల క్రితమే తెలిసిందని.. విదేశాలకు పంపించి వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేస్తానని చెప్పినట్లు పవన్ పేర్కొన్నారు. ఆయన్ని కలిసేందుకు ఈ నెల 29న వెళ్లాలని అనుకున్నానని.. కానీ ఈలోపే ఇలా జరిగిపోయిందని బాధపడ్డారు. తనకు ఎంతో నియమ నిబంధనలతో శిక్షణ ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. తొలుత శిక్షణ ఇచ్చేందుకు హుసైని ఒప్పుకోలేదని.. ఎంతో బతిమాలితే ఒప్పుకున్నారనే విషయాన్ని వెల్లడించారు. తెల్లవారుజామునే వెళ్లి.. సాయంత్రం వరకూ అక్కడ శిక్షణ పొంది బ్లాక్‌బెల్ట్ సాధించినట్లు పేర్కొన్నారు. ఇంకా ఎంతో స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేసేవారిని అన్నారు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. మరణానంతరం ఆయన దేహాన్ని మెడికల్ కాలేజీకి ఇవ్వడం ఆయన ఆలోచన దృక్పథాన్ని వెల్లడించిందన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# దర్శకుడు మనోజ్ భారతీరాజా మృతి



తమిళ సినీ దర్శకుడు భారతీరాజా కుమారుడు మనోజ్ భారతీరాజా(48) మృతి చెందారు. ఆయన మృతి పట్ల అభిమానులు, సినీ ప్రముఖులు దిగ్భ్రాంతికి గురి అయ్యారు. గుండెపోటుతో కారణంగా చెన్నైలోని నివాసంలో మంగళవారం రాత్రి మనోజ్ మృతి చెందారు. నెల రోజుల క్రితం ఓపెన్ హార్ట్ సర్జరీ జరగగా, వైద్యుల సూచన మేరకు ఇంట్లో చికిత్స పొందుతున్నారు. మూడు రోజుల క్రితం అనారోగ్యం దెబ్బతిని అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. మనోజ్ మృతి విని షాక్ కు గురైయానని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సామాజిక మాధ్యమంలో పోస్టు చేశారు. మనోజ్ భారతీరాజా, దర్శకుడు భారతీరాజా కుమారుడిగా సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టినప్పటికీ, తనదైన నటనా శైలి మరియు దర్శకత్వ ప్రతిభతో గుర్తింపు పొందారు. 1990లలో “తాజ్‌మహల్” చిత్రంతో నటుడిగా తొలి అడుగు వేసిన మనోజ్, ఆ తర్వాత “కిళిప్పేట్టు” వంటి చిత్రాలతో దర్శకుడిగా కూడా తన సత్తా చాటారు. ఆయన చిత్రాలు సామాజిక అంశాలను స్పృశిస్తూ, భావోద్వేగాలను అద్భుతంగా ఆవిష్కరించడంలో ప్రత్యేకతను సంతరించుకున్నాయి. సినీ ప్రముఖులు, అభిమానులు ఆయన కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ మనోజ్ కు నివాళులు అర్పిస్తున్నారు.



# రాబిన్‌హుడ్ ఫన్ సినిమా

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీ స్ట కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హైబడ్జెట్‌తో నిర్మించింది. ఈ చిత్రంలో నట కిరీ టి రాజేంద్రప్రసాద్ కీలక పా త్ర పోషించారు. ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్న ర్ ప్రత్యేక అతిథి పాత్రలో న టించారు. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదల కు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీలీల విలేకరుల సమావేశంలో మా ట్లాడుతూ “-ఇందులో నా పా త్ర పేరు నీరా వాసుదేవ్. ఫారిన్ నుంచి ఇండియా వచ్చిన అమ్మాయిగా కనిపిస్తాను. తను తన సొంత ప్రపంచంలో ఉంటుంది. ఈ ప్రపంచమంతా తన చుట్టూనే ఉంటుందని అనుకుంటుంది. ఈ క్యారెక్టర్ చాలా క్యూట్ అండ్ బబ్లీగా ఉంటుంది. తప్పకుండా అందరికీ నచ్చుతుంది. నితిన్‌తో వర్క్ చేయడం చాలా కంఫర్ట్‌గా ఉంటుంది. చాలా ప్రశాంతంగా ఉంటుంది. ఆయన ఫ్యామిలీ పర్సన్‌లాగా ఉంటారు. సినిమాని ఆడియన్స్ మంచి హిట్ చేస్తారనే నమ్మకం ఉంది. ఈ సినిమాతో నితిన్, నాది హిట్ జంట అవుతుందనే నమ్మకం ఉంది. -వెన్నెల కిషోర్, రాజేంద్రప్రసాద్ ట్రాక్ షూట్ చేస్తున్నప్పుడే పడి పడి నవ్వాము. ఇందులో వెన్నెల కిషోర్ కామెడీని చాలా ఎంజాయ్ చేశాను. మా ఇద్దరి మధ్య వచ్చే సీన్స్ కూడా హిలేరియస్‌గా ఉంటాయి. %-% ఇంత ఫన్ ఉన్న సినిమాని నా కెరీర్‌లో ఇప్పటివరకు చేయలేదు. నా కెరీర్‌లో పూర్తి ఫన్ ఎంటర్‌టైనర్‌గా నిలిచే సినిమా ఇది. ఇక ప్రస్తుతం పరాశక్తి సినిమా చేస్తున్నాను. రవితేజతో మాస్ జాతర చేస్తున్నాను. కన్నడ-, తెలుగులో జూనియర్ సినిమా చేస్తున్నా. ఇంకొన్ని సినిమాలు ఉన్నాయి. మేకర్స్ ప్రకటిస్తారు”అని అన్నారు.

# ఇంకోసారి అలా జరగదు..



ఈ మధ్యకాలంలో సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్లలో కొందరి మాటలు తీవ్ర వివాదానికి దారి తీస్తున్నాయి. తాజాగా సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ కూడా ప్రముఖ ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్‌ని అసభ్యపదజాలంతో దూషించి వివాదంలో చిక్కుకున్నారు. వెంకీ కుడుముల దర్శకత్వంలో నితిన్ హీరోగా నటిస్తున్న ‘రాబిన్‌హుడ్’ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో రాజేంద్రప్రసాద్ డేవిడ్ వార్నర్‌ని దూషించారు. దీంతో వార్నర్ అభిమానులంతా ఆయనపై ఫైర్ అయ్యారు. అయితే ఈ విషయంపై రాజేంద్రప్రసాద్ వివరణ ఇచ్చారు. ఓ వీడియో ద్వారా ఆయన క్షమాపణ చెప్పారు. ‘రాబిన్‌హుడ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌లో డేవిడ్ వార్నర్ మీద అనుకోకుండా నా నోటి నుంచి ఓ మాట దొర్లింది. అది ఉద్దేశపూర్వకంగా చేసింది కాదు. ఆ ఫంక్షన్‌కి వచ్చే ముందు మేమంతా కలిసి ఎంతో అల్లరి చేశాము. నితిన్‌ని అతన్ని(వార్నర్) మీరంతా నా పిల్లల్లాంటోళ్లు అని అన్నాను. నేను అతన్ని నువ్వు యాక్టింగ్‌లోకి రా నీ సంగతి చెప్తాను అంటే.. అతను నువ్వు క్రికెట్‌లోకి రా నీ సంగతి చెప్తానని అన్నాడు. ఇలా అంతా కలిసి అల్లరి చేశాము. ఏది ఏమైనా ఐ లవ్ డేవిడ్ వార్నర్, వార్నర్ లవ్స్ అవర్ ఫిలిమ్స్. అయినప్పటికీ.. ఎవరి మనస్సైనా బాధపెట్టి ఉంటే నేను క్షమాపణ కోరుతున్నాను. ఇంకోసారి నా నుంచి ఇలాంటి తప్పు జరగకుండా చూసుకుంటాను. కానీ, 28వ తేదీన రాబిన్‌హుడ్ సినిమా మాత్రం అందరు తప్పక చూడండి’ అని రాజేంద్రప్రసాద్ వీడియోలో పేర్కొన్నారు.

# గాడ్ ఫాదర్ తప్పులేంటో తెలిసొస్తున్నాయ్

మూడేళ్ళ క్రితం వచ్చి వెళ్లిపోయిన గాడ్ ఫాదర్ ప్రస్తావన ఇప్పుడెందుకు అనుకుంటున్నారా. ఎల్2 ఎంపురాన్ రిలీజ్ వేళ మోహన్ లాల్ కు దీనికి సంబంధించిన ప్రశ్నలు ఎదురవుతున్నాయి. 2022లో లూసిఫర్ రీమేక్ గా రూపొందిన గాడ్ ఫాదర్ మీద చిరంజీవి ఎన్నో ఆశలు పెట్టుకుని దర్శకులను మార్చుకుంటూ వచ్చారు. ముందు సుజిత్ తో ఒక వెర్షన్ రాయించారు. తర్వాత సుకుమార్ సలహాలు తీసుకున్నారు. ఒక దశ దాటాక వివి వినాయక్ వచ్చాడని ప్రచారం జరిగింది. తర్వాత బాబీని స్వయంగా మెగాస్టారే అడిగారు. ఫైనల్ గా మోహన్ రాజా చేతికొచ్చింది. ఎంతో ఊహించుకుంటే యావరేజ్ దగ్గర ఆగిపోయింది.లూసిఫర్ ఫలితం రిపీట్ కాకపోవడానికి ప్రధాన కారణం కొన్ని పాత్రలను తీసేసి మార్పులు చేయడమేనని మోహన్ లాల్ అభిప్రాయపడ్డారు. ఇది నిజమే. ఎందుకంటే ఒరిజినల్ వెర్షన్ సెకండాఫ్ లో హీరో తమ్ముడిగా సీఎం పాత్రలో ఎంట్రీ ఇచ్చే టోవినో థామస్ ఎపిసోడ్ చాలా బాగుంటుంది. దాన్ని రామ్ చరణ్ తోనో లేదా సాయిధరమ్ తేజ్ తోనో చేయించి ఉంటే నెక్స్ట్ లెవెల్ కు వెళ్ళేది. కానీ అది పూర్తిగా తీసేసి చిరు, నయనతారల మీద ట్రాక్ నడపడంతో సోల్ పోయింది. దీంతో రెండో సగం భారంగా, ఎగ్జైట్ మెంట్ లేకుండా సాగుతుంది. ఇంటర్వెల్ దాకా ఉన్న గూస్ బంప్స్ తర్వాత ఆగిపోతాయి. ఒకవేళ యధాతథంగా తీసి ఉంటే ఇప్పుడు ఎల్2 ఎంపురాన్ ని గాడ్ ఫాదర్ 2గా తీసే ఛాన్స్ దొరికేది. చిరంజీవి వయసుకు తగ్గట్టు ఇచ్చిన ఎలివేషన్లు, తమన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, డ్యూయెట్లు లేకుండా సీరియస్ టోన్ కు కట్టుబడిన విధానం గాడ్ ఫాదర్ ని బెస్ట్ మూవీగా మలచలేకపోయాయి. సో ఎల్2ని రీమేక్ చేయాలన్నా ఛాన్స్ లేకుండా పోయింది. మోహన్ లాల్ మాత్రం సీక్వెల్ తో తెలుగులోనూ పెద్ద హిట్టు కొడతాననే నమ్మకంతో ఉన్నారు. ఫస్ట్ పార్ట్ డబ్బింగ్ వెర్షన్ థియేటర్ వెర్షన్ లో జరిగిన నిర్లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రమోషన్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఎల్లుండికి బాక్సాఫీస్ తీర్పు వచ్చేస్తుంది.

